
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 09, ఏప్రిల్ 2025 16 పేజీలు





2వ పేజీలో..

లంచం తీసుకుంటూ పట్టుపడ్డ మరో

# అవినీతి తిమింగలం

స్టేషన్ బైయిల్ కోసం లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై అంతిరెడ్డి

ఫిర్యాదు దారుడు నుంచి 15 వేలు డిమాండ్

ఎస్సై అంతిరెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నట్లు వెల్లడి

ఎస్సై ఇంట్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఏసీబీ డిఎస్పీ వెల్లడి

చింతలపాలెం (ప్రభాతవార్త) ఏప్రిల్ 8:
సూర్యాపేటజిల్లా చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి లంచం తీసుకుంటూ అవినీతి నిరోదకశాఖ అదికారులకు

# బండ..భారం

ఆందోళనలకు సిద్ధమవుతున్న రాజకీయపక్షాలు

సూర్యాపేట జిల్లాలో 25 ఏజెన్సీలు 4,10,075 గ్యాస్ కనెక్షన్లు

ఉజ్వల వినియోగదారులకు పెంచిన ధర వర్తింపు

మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు గతంలోనే హామీ ఇచ్చిన ప్రభుత్వం


ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు నింగినంటాయి. మరోవైపు కూరగాయల ధరలు అందుబాటులో లేవు. పెట్రోల్, డీజిల్ ధరలు ఇంతకుముందే పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వము గ్యాస్ బండపై మరో 50 రూపాయలు పెంచడంతో సామాన్య ప్రజలపై భారం పడింది. జీవనం భారంగా పరిణమించిన తరుణంలో గ్యాస్ ధర పెంచడంతో మరింత భారమైంది. గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ ధరను 50 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వము నిర్ణయించడంతో సోమవారం అర్ధరాత్రి నుండే ధరలు అమలులోకి వచ్చాయి.

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

## ధర తగ్గింపునకు డిమాండ్

సాధారణ వినియోగదారులతో పాటు నిరుపేద ఉజ్వల పథక లబ్ధిదారులు కూడా పెంచిన ధరలు వర్తిస్తాయని కేంద్ర చమురు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పష్టం చేశారు. ఎల్పిజి విక్రయాలపై పెట్రోలియం సంస్థలు నష్టాలు మూటగట్టుకుంటున్నందున ఈ నిర్ణయము తప్పలేదని అంటున్నారు.

2 లో..





గ్యాస్ ధర తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న దృశ్యం



16వ పేజీలో..

# సన్నబియ్యం పథకం.. చారిత్రాత్మకం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి...

సన్నబియ్యం లబ్ధిదారులతో కలసి భోజనం చేసిన కలెక్టర్

మాడుగులపల్లి, ఏప్రిల్ 08ప్రభాతవార్త
సన్న బియ్యం పథకం పేదలకు మేలు జరిగే పథకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండలం, ఇందుగుల గ్రామంలో సన్న బియ్యం పథకం లబ్ధిదారు రేఖ జానకమ్మ ఇంట్లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి అధికారి హరీష్ కుమార్ లతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చరిత్రలో

2 లో..

# అడ్డగోలు అంచనాలు

అందిన కాడికి నిలువు దోపిడి

సహకార వ్యవస్థలో దుర్వినియోగమౌతున్న ప్రజాధనం

ప్రభుత్వానికి భారీగా గండి

విచారణ చేస్తే ఆడిట్ అధికారుల దందా బట్ట బయలు

పాలకవర్గ సభ్యులే కాంట్రాక్టర్లు

తొవ్విన కొద్ది పుట్టుకొస్తున్న అక్రమాలు

చోద్యం చేస్తున్న అధికార గణం

లోతైన విచారణకు అఖిలపక్షాలు డిమాండ్

భువనగిరి, ప్రభాతవార్త
సహకార వ్యవస్థలో చేపట్టిన నిర్మాణాల పేరిట నిబంధనలకు విరుద్దంగా అడ్డగోలుగా అంచాలు పెంచేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో జరిగే పని గోరంతా అయితే అంచనాలు తయారు చేయడంలో(ఎస్టిమేషన్)లో కొండంత చూపుతూ నిధుల దుర్వినియోగానికి ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార సంఘాలు ఉండగా వాటి పరిధిలో మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూర్, సంస్థాన్‌నారాయణపురం, రామన్నపేట, భూదాన్‌పోచంపల్లి, వలిగొండ తదితర మండలాల పరిధిలో గోదాములు, సహకార సంఘాల కార్యాలయాల భవనాల నిర్మాణాలు, పెట్రోల్ బంకుల ఏర్పాటుకు నిర్మాణ ప్రక్రియలకు అడుగులు వేశారు. గత నాలుగు రోజులుగా సహకార సంఘాల్లో కొనసాగుతున్న అవినీతి అక్రమాలను వెలుగులోకి తెస్తూ వరుస కథనాలతో ప్రభావతవార్త అనేక అక్రమాలను వెలుగులోకి తెస్తున్న వాయినాన్ని మర్చిపోకముందే తాజాగా కనికట్టు, కాకి లెక్కలు సృష్టిస్తూ తప్పుడు గణాంకాలతో పొంతన లేని అంచనాలతో ఎస్టిమేషన్‌లను తయారు చేస్తున్న సంఘటనలు ఒకటి..ఒక్కటి వెలుగులోకి వస్తున్నాయి.

# బండ భారం

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో ఎల్పిజి సిలిండర్ ధర ఉజ్వల వినియోగదారులకు 503 రూపాయల నుండి 553 కు పెరిగింది. సాధారణ వినియోగదారులకు ధర 853 రూపాయలకు చేరింది. హైదరాబాదులో పాతదర 855 రూపాయలు కాగా కొత్త ధర 905 రూపాయలకు చేరింది. అంతేకాకుండా పెట్రోల్ డీజిల్ పై ఎక్సైజ్ సుఖాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం రెండు రూపాయల చొప్పున పెంచింది. అయితే ఈ పెంపు రిటైల్ ధరలకు వర్తించదని భారం సామాన్య వినియోగదారులపై పడదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పెట్రోల్ ధరలు మాత్రం సామాన్యులపై భారం పడదని కేంద్ర ప్రభుత్వం అంటుంది. గ్యాస్ బండ ధర పెరగడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభమయ్యాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరుకు సిద్ధమవుతున్నాయి. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా వామపక్షాలైన సిపిఎం సిపిఐ తో పాటు అనుబంధ సంఘాలు కూడా ఆందోళనలకు పిలుపునిస్తున్నాయి. మంగళవారము ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలుచోట్ల వామపక్ష పార్టీల నాయకులు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ఆందోళనలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలకు సిలిండర్ ఇస్తున్న నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వము పెంచడం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వంపై పెంచిన ధరలు తగ్గించేందుకు ఒత్తిడి తెస్తామంటున్నారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు నియోజకవర్గాలలో ఆందోళనలు చేపట్టారు. అంతర్జాతీయ మార్కెట్లో ఎల్పిజి ధర పెరగడము ఇతర కారణాలతో ఒక్కో సిలిండర్ పై 50 రూపాయలు పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకోవడం పలు రాజకీయ పక్షాల పార్టీలకు మింగుడు పడటం లేదు. సామాన్య ప్రజలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 14.2 కిలోల సిలిండర్ ధర 876 రూపాయల నుంచి 926 రూపాయలకు పెరిగింది. సూర్యాపేట జిల్లాలో ప్రతినెల 2 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయి. ఉజ్వల యోజన లబ్ధిదారులు కూడా పెంచిన ధర వర్తిస్తుంది. జిల్లాలో పెద్ద మొత్తంలో సిలిండర్లు సరఫరా అవుతుండడంతో లక్షల రూపాయల్లో వినియోగదారులపై అదనపు భారము పడుతుంది. ఎంతో కాలంగా వంట గ్యాస్ ధరలను కేంద్రం కంపెనీలు పెంచలేదు. వాణిజ్య గ్యాస్ ధరలను మాత్రం పెంచుతూ తగ్గిస్తూ వచ్చింది. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వము 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తుండగా ప్రస్తుతము ధర పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వము ఇస్తుందా లేదా వినియోగదారుడే చెల్లించాల్సి వస్తుందా అనే విషయమై తెలియాల్సి ఉంది. ప్రస్తుతం 500 రూపాయలు సిలిండర్ పథకం కింద పూర్తి పైకం వినియోగదారుడు చెల్లిస్తే అనంతరం ప్రభుత్వము వినియోగదారుల ఎకౌంట్లో జమ చేస్తుంది. సూర్యాపేట జిల్లాలో మూడు కంపెనీలకు చెందిన 13 సాధారణ డిస్ట్రిబ్యూటర్లు 12 గ్రామీణ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు. 25 ఏజెన్సీల పరిధిలో 4,10,075 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి ఒక్కో కుటుంబము సుమారు 6 సిలిండర్ల వరకు పట్టణ ప్రాంతాల్లో సుమారు 8 నుంచి 12 సిలిండర్ల వరకు వినియోగిస్తుంటారు. దీని ప్రకారం జిల్లాలోని 25 ఏజెన్సీల ద్వారా సుమారు రెండు లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వము మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుంది. ధరలు ఎంత పెరిగినా ఆలబిదారులకు ప్రభుత్వము అదే ధరకు సిలిండర్ను సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో మహాలక్ష్మి పథక లబ్ధిదారులకు పెరిగిన సిలిండర్కు 50 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము రాయితీ రూపంలో తిరిగి వారి ఖాతాల్లో జమ చేస్తుంది. దీంతో లబ్ధిదారులకు పెరిగిన గ్యాస్ ధరల ప్రభావము ఉండదు. పథకం వర్తించని వారు మాత్రం తప్పనిసరిగా పెరిగిన 50 రూపాయలు చెల్లించాల్సిందే. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఇక వివిధ పార్టీల నాయకులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు.

మంగళవారం కోదాడ, సూర్యాపేట పట్టణాల్లో సిపిఎం ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతూ నాయకులు కార్యకర్తలు ఆందోళన ప్రధాన రహదారులపై కొంతసేపు రాస్తారోకో చేశారు. పెంచిన ధరలను తగ్గించేంతవరకు పోరు సాగిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వము ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజానీకంపై మోయలేని భారం మోపుతున్నాయని సిపిఎం నాయకులు ఆరోపించారు. నేటి నుండి ఆందోళనలు మరింత ఉధృతం కానున్నాయి. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు.



## మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల ఏర్పాట్లపై సన్నాహక సమావేశం

### పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 8

ఈనెల 11న నిర్వహించనున్న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల ఏర్పాట్ల విషయమై బిసి సంఘాలు ,ఎస్సీ, ఎస్టీ ,ప్రజా సంఘాలు, తదితర సంఘాల ప్రతినిధులు,అధికారులతో మంగళవారం సన్నాహక సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వేడుకల మాదిరిగానే జ్యోతిబాపూలే వేడుకలను సైతం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహిస్తామని తెలిపారు. వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల మాదిరిగానే మహాత్మా జ్యోతిబాపూలే జయంతి రోజున ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని, వేడుకల సందర్భంగా స్టేజి పై రిజిస్టర్డ్ సంఘాల నుండి ఒక్కొక్కరిని మాట్లాడేందుకు అనుమతించాలని, వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిధులు ఎక్కువగా కేటాయించాలని, పాఠశాల విద్యార్థులకు జ్యోతిబాపూలే చేసిన పనులను తెలిసేలా అవగాహన కల్పించాలని, విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని ,అన్ని కార్యాలయాలలో జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలు నిర్వహించాలని, బీసీ సంక్షేమ శాఖ ద్వారా బీసీలకు అమలు చేసిన పథకాలపై ప్రగతి నివేదిక సమర్పించాలని, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల సందర్భంగా అవసరమైన టెంటు,డయాస్ ,కుర్చీలు,తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, వివిధ బీసీ సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అడ్డగోలు అంచనాలు

(మొదటి పేజీ తరువాయి..)

క్షేత్ర స్థాయిలో నిర్మాణాలు చేపట్టే ప్రదేశాలకు కూతపెట్టు దూరంలోనే ముడి సరుకులు లభించే అవకాశాలు ఉన్నప్పటికీ సుమారుగా 50 కిలో మీటర్ల పై చిలుకు నుంచి తీసుకెళ్తున్నట్లు అంచనాలను నివేధికలను పొందుపర్చుతూ దర్జాగా నిధుల దుర్వినియోగానికి సహకరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎస్టిమేషన్ అంచనాలు పెరుగకుండా క్యూసీ, వ్యాట్, సీనరేజ్ చార్జీలను పొందపర్చకుండా నివేధికలను తయారు చేస్తూ ఎస్టిమేషన్‌లో ఎన్ని రూ.లక్షలు అయితే పొందుపర్చారో అదే స్థాయిలో ఎంబి. రికార్డులు చేస్తూ దర్జాగా సహకార సంఘాల నుంచి అభివృద్ది పనుల పేరిట నిధులను అడ్డగోలుగా డ్రా చేస్తున్నారని ఫిర్యాదులు ఉన్నతాధికారుల దృష్టికి పోయినా మౌనం వహించడంలో ఉన్న ఆంతర్యమేమిటని పలువురు నిశ్చితంగా ప్రశ్నిస్తున్నారు. జులై 31, 2024న మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో గత ఐదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో సుమారుగా రూ.13 లక్షల విలువచేసే పెట్రోల్, డిజిల్ దిగుమతి చేసినా నేటికీ వినియోగదారులకు సరఫరా చేయలేని దుస్థితి నెలకొనడంతో సదరు బంకులో పోసిన పెట్రోల్, డిజిల్‌లో ఎన్‌సిపి తగ్గిపోయే ప్రమాదం చోటు చేసుకోవడంతో పెట్రోల్ పోసుకోవడానికి వినియోగదారులు ముందుకు రావడం లేదు. ఇదే పెట్రోల్ బంకును జనరల్ పంపుగా మార్చడానికి మరో రూ.9 లక్షలు వెచ్చించినా సంఘానికి గత 8 నెలలుగా నయా పైసా ప్రయోజనం చేకూరిన దాఖలాలు లేవు. అడ్డగూడూరు సొసైటీలో ఎరువుల కొనుగోలు, పంపు దినుసుల పరఫరాలో నిబంధనలను అతిక్రమించి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆడిట్ అధికారులు గుర్తించినా సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకునేలా ఆడిట్ అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు నివేధికలు చేరవేశారన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా సహకార సంఘాల్లో పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైన సభ్యుల పేరిట ఎటువంటి కాంట్రాక్టు పనులు చేపట్టవద్దని సహకార సంఘాల్లోని బైలాలో స్పష్టంగా పేర్కొన్నా యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం పాలకవర్గ సభ్యుల పేరిటనే తీర్మాణాలు చేస్తూ రూ.కోట్ల అభివృద్ధి పనులను దర్జాగా నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా సహాయ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదులు వెళ్లినా ఎక్కడా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. జిల్లా సహాయ అధికారి పరిధిలో పెట్రోల్ బంకుల సంబంధించిన ఎటువంటి సమాచారం లేదని తేల్చి చెబుతున్న అధికారులే దొడ్డి దారిన అనుమతులు పొందిన ప్రొసిడింగ్‌ల మేరకు దర్జాగా నిధులు డ్రా చేస్తుండటం, సదరు నిధులు సక్రమంగానే ఖర్చు చేసినట్లు ఆడిట్ అధికారులు నివేధికలు పొందుపర్చడం గమనార్హం.

మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం పెట్రోల్ బంకును నిర్వహించేందుకు అధికారికంగా పూర్తి స్థాయిలో అనుమతులు రాకపోయినా గత 8 నెలల క్రితం సుమారు రూ.13 లక్షల విలువచేసే పెట్రోల్, డిజిల్‌లను ట్యాంకుల్లో పోసి చేతులు ఎత్తేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. వాస్తవంగా జిల్లాలో 2017-18 ఖరీఫ్ సీజన్ నుంచి ఇప్పటి వరకు 36,22,895 మెట్రిట్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేస్తే అందుకు గాను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సుమారుగా రూ.31,07,69,139లు చెల్లించినట్లు సమాచారం.

అందులో సహకార సంఘాలకే రూ.47,28,46,782లు కమీషన్ డబ్బులు చెల్లింపులు జరిగాయి. ఎస్టిమేషన్‌లో తప్పుడు గణాంచాలు నమోదు చేస్తూ సహకార సంఘాల నిబంధనలను తుంగలో తొక్కుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న అక్రమార్కులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిస్తే తప్పుడు రికార్డులు చేసిన అధికారులు, చేయ్యని పనులు చేసినట్లు అధికారులను మచ్చిక చేసుకుని సంఘాల నుంచి నిధులను డ్రా చేసిన బాధ్యుల మెడకు ఉచ్చు బిగించుకునే అవకాశం లేకపోలేదు. క్షేత్ర స్థాయిలో పనిచేసే కింది స్థాయి ఉద్యోగులు చిన్న..చిన్న తప్పులు చేస్తేనే క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారులు సహకార సంఘాల్లో మౌళిక సదుపాయాల అభివృద్దిలో భాగంగా గత ఐదేళ్ల క్రితం ఎన్‌డిసిసి బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ జిపాజింట్ చేసిన డబ్బులను విత్‌డ్రా చేసి కరగదీస్తున్న సహకార సంఘాల అధికారులు నోరు మెదపకపోతున్న తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## లంచం తీసుకుంటూ పట్టుపడ్డ మరో అవినీతి తిమింగలం

(మొదటి పేజీ తరువాయి..)




రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. నల్గొండ ఏసీబీ రేంజ్ డీఎస్పీ జగదీష్ చందర్ వెల్లడించిన వివరాలప్రకారం గత ఏడాది అక్టోబర్ 23 వ తేదీన పీడీఎస్ బియ్యం ట్రాన్స్ పోర్ట్ చేసే విషయంలో ఆరుగురిపై కేసు నమోదు అయ్యిందని, ఆ కేసు విషయంలో మరో వ్యక్తి కుడా ఉన్నాడని విచారణలో తేల్చి అతడిని స్టేషన్ కు పిలిపించి బెయిల్ ఇవ్వడానికి ఎస్సై ఆ వ్యక్తి నుంచి రూ 15 వేలు డిమాండ్ చేశాడు . దీంతో ఆ వ్యక్తి అంత మొత్తాన్ని ఇచ్చుకోలేనని 10 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఎస్ ఐ తో ఒప్పందం కుదుర్చుకున్నాడు . ఈ క్రమంలోనే ఆ వ్యక్తి నల్లగొండ ఏసీబీ అదికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు . ఆ వ్యక్తి ఫిర్యాదు తో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రహస్య విచారణ చేపట్టారు . విచారణలో ఈ పిర్యాదు పాటు అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని నిర్ధారణకు వచ్చారు . దీంతో మంగళవారం సాయంత్రం ఫిర్యాదు దారుడికి కెమికల్ పూసిన 10 వేలు ఇచ్చి ఎస్సైకి ఇవ్వమని పంపించారు . ఆ డబ్బులు తీసుకున్న ఎస్సై తన ప్యాంటు జేబులో పెట్టుకున్నాడు . అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు ఎస్ఐ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు . పట్టుబడ్డ ఎస్సై అంతిరెడ్డి ని , హైద్రాబాద్ నాంపల్లి లోని ఏసీబీ కేసుల న్యాయమూర్తి ఎదుట హాజరు పరచనున్నట్లు తెలిపారు. మరో టీం ఎస్సై అంతిరెడ్డి ఇంట్లో సోదాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడుగుతూ ఇబ్బందులకు గురి చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి సంప్రదించాలని, వాట్సప్ నెంబర్ 9440446106 ద్వారా సమాచారం ఇవ్వాలని లేని యెడల సోషల్ మీడియా ద్వారా కూడా ఫిర్యాదు ఇవ్వవచ్చని తెలిపారు.. అలాంటి ప్రభుత్వ ఉద్యోగులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పులిచెర్ల లో ఐకెపి సెంటర్ ను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు వినతి




పెద్దవూర ఏప్రిల్ 8 ప్రభాతవార్త

పులిచెర్లలో ఐకెపి సెంటర్ ను ఏర్పాటు చేయాలని మంగళవారం తాసిల్దార్ శ్రీనివాస్కు వినతి పత్రం అందజేశారు. బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, పులిచెర్ల గ్రామ రైతులు అందజేశారు. పెద్దవూర మండలానికి చెందిన పులిచెర్ల గ్రామ రైతులు తమ హక్కుల సాధనకు మరో ముందడుగు వేసారు. ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం మార్కెట్లో దళారుల దండయాత్ర నుండి రక్షణ కోసం, రైతుల ఉత్పత్తికి న్యాయమైన ధర కల్పించే లక్ష్యంతో తాసిల్దార్ ను కలిశారు.. ధాన్యం కొనుగోలు కేంద్రంగా ఐకెపి సెంటర్ను తక్షణమే ప్రారంభించాలనే ప్రధాన డిమాండ్తో, రైతులు మౌనంగా గుండెల్లో ఆవేదనను, కళ్లలో ఆశను, మాటల్లో ధైర్యాన్ని కలిపి పూనిన తీరుగా ఈ వినతి చేశారు. రైతులకు మార్కెట్లో సముచిత గౌరవం కలగాలన్నది వారి ఆకాంక్ష. దళారుల చేతుల్లో నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలన్న ఆవేశం వారిలో కనిపించింది. అదే సందర్భంలో, సాగునీటి కొరతతో వణికిపోతున్న పంటల గురించి కూడా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం వారం రోజులపాటు కెనాల్ ద్వారా సాగునీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇది తక్షణ చర్యగా తీసుకోకపోతే, వ్యవసాయాన్ని గట్టిగా నిలబెట్టడం కష్టమవుతుందని వారు స్పష్టం చేశారు. ఈ అన్నింటిపై ఎమ్మార్వో వెంటనే స్పందిస్తూ, రైతుల డిమాండ్లను గమనించి, "రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అత్యంత బాధాకరమైనవే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వీలైనంత త్వరగా ఐకెపి సెంటర్ను ఏర్పాటు చేస్తాం. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటాం," అంటూ హామీ ఇచ్చారు. ఈ ప్రకటనతో రైతుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా పాల్గొన్న రైతులు ఎమ్మార్వో గారి స్పందనను హర్షిస్తూ, "ఇది రైతుకు ఊరట కలిగించే ప్రకటన. మేం కోరింది న్యాయం మాత్రమే – అది లభించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం హర్షనీయమైన విషయం," అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వా నికి, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ సంఘ నాయకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ గారు, కంభంపాటి కృష్ణ, బుడిగపాక సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య, గుజ్జ చెన్నారెడ్డి, బొడ్డుపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి చిరంజీవి, జిల్లా కొండలు, బాలగోని రాములు, వీరబోయిన సైదులు, పగిళ్ల రాములు, పగిళ్ల శంకర్, కామిశెట్టి సైదులు, రేడియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బోనస్ ఉన్న ఆచరణ సున్నా : వీరెల్లి వెంకటేశ్వర్లు

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:



ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసి ఆచరణలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరెల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అనుముల మండలం, తిరుమలగిరి సాగర్ మండలంలో వివిధ ఐకెపి సెంటర్లను పరిశీలించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు విత్తనం నాటి నుండి పంటనమ్మే వరకు అనేక రూపాల్లో దోపిడి కి గురవుతున్నారని, తీరా పంట అమ్ముకునే ముందు ఐకెపి సెంటర్ల రైతులకు మాత్రమే బోనస్ ధర అందిస్తున్నారని రైతులు ఐకెపి సెంటర్లో వారం రోజులపాటు ఎండ పెట్టాలంటే వర్షాలతో తడిసి ముద్ద అయితే పూర్తిగా నష్టపోతామని అందుకే మిల్లర్లలో అమ్ముతున్నామని చెప్పారన్నారు. కావున ప్రభుత్వం మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యాన్ని కూడా బోనస్ ధర అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, రైతులు వెంకన్న, యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్కవాడ పై ప్రజలను చైతన్య పరచాలి: సిడిపిఓ ఉదయశ్రీ

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 8:



ఈనెల 8వ తేదీ నుంచి 22 వరకు జరిగే పోషణ పక్కవాడపై ప్రజల్లో చైతన్యం తేవాలని సిడిపిఓ ఉదయశ్రీ అన్నారు. మంగళవారం హాలియాలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 15 రోజులపాటు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రజల్లో నాలుగు అంశాలపై అవగాహన పెంచాలని అందులో పోషణ ట్రాకర్లు బెనిఫిషరీ మాడ్యువల్ పైన అవగాహన కల్పించడం, లోప పోషణతో బాధపడుతున్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం, పిల్లల్లో ఉభయ కాయం రాకుండా చూడడం, కిశోర బాలికలకు టెస్టులు నిర్వహించి రక్తహీనత రాకుండా కాపాడడం వీటి పైన అవగాహన కల్పించాలని కోరారు. 15 రోజుల కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి తహసిల్దార్ రఘు ఛైర్ పర్సన్స్ గా, ఎంపీడీవో సుజాత వైస్ చైర్మన్ గా, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, పిహెచ్సి డాక్టర్ రామకృష్ణ సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేశారు.

# యాచారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 8 :



అనుముల మండలంలోని యాచారం గ్రామంలో రైతు స్వయం కృషి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి సరిత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రానికి రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని, తాలు లేకుండా చూడాలని అన్నారు. నిబంధనల ప్రకారం ఆరబెట్టి ప్రభుత్వ మద్దతు ధర 2320 రూపాయలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ అరవింద్, ఎఫ్ డైరెక్టర్లు కాసాని జానయ్య, చెదురుపల్లి రాములు, సీఈఓ ఎం.నర్సింహ, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద కేసులో నిందితునికి ఆరు నెల ల జైలు శిక్ష

**కట్టంగూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** గత 09.12.2014 రోజు పామనగుండ్ల గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో నిందితునికి 6 నెలలు జైల్ శిక్ష మరియు రూ. 2వేల జరిమాన విధిస్తూ నకిరేకల్ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ షేక్ ఆరిఫ్ సోమవారం తీర్పు నిచ్చినట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. ఈ కోర్టు తీర్పుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 09.12.2014 రోజు తెల్లవారుజామున 03.15 గంటల సమయమున, ఏపీ ఎస్ సి ఆర్ టి సి ఏలూరు డిపోకు కి చెందిన బస్ డ్రైవరు బొమ్మాజీ మోహన్ అను అతడు ఏలూరు నుండి పాసింజర్స్ తో హైదరాబాద్ కి వెళ్ళు చూ, తన బస్ ని అతివేగముగా అజాగ్రత్తగా నడిపి పామనగుండ్ల గ్రామ శివారులో ముందు ఆగి ఉన్న లారీకి వెనుక నుండి టక్కరు ఇవ్వగా, బస్ లో ఉన్న ఒక వ్యక్తి మరణించగా ఇంకా 8 మందికి గాయములు తగిలినవి. ఇట్టి విషయములో అప్పటి యస్. ఐ, యం. విజయ్ ప్రకాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం అంతిమ నివేదిక నకిరేకల్ కోర్టులో ఫైల్ చేయగా, కేసు విచారణ అనంతరము ఈ రోజు నేరస్థుడు అయిన బొమ్మాజీ మోహన్ అను అతనికి 6 నెలల జైల్ శిక్ష మరియు 2000/ రూపాయల జరిమానా విధించినారు. కేసు విచారణ కు ప్రస్తుత రవీందర్, కోర్టు పిసి, కె. వెంకన్న సహకరించించగా ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీఓ కే.విజయ వాదించినారు.

## నేరాలు-దారుణాలు

# చింతపల్లి వైన్స్‌లో చోరీ

చింతపల్లి,8ఏప్రిల్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వైన్స్ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల కేంద్రం లోని దుర్గా వైన్స్‌లో తెల్లవారుజామున పైభాగంలోని రేకులను తొలగించి దుండగులు వైన్స్ దుకాణంలోకి ప్రవేశించినట్లు తెలిపారు. దుకాణంలో మద్యంతోపాటు నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటనాస్థలానికి వెళ్లి స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. 15వేల రూపాయల నగదుతోపాటు మద్యం బాటిల్స్ చోరీకి గురైనట్లు వెల్లడించారు.

# అశ్లీల వీడియోలు, చిత్రాలు షేర్ చేసిన వ్యక్తి అరెస్ట్

**హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త** అశ్లీల వీడియోలు, చిత్రాలను ఇతరులకు, గ్రూప్‌లలో షేర్ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సిఐ జి.చరమంద రాజు మంగళవారం తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గాంధీపార్క్ ప్రాంతానికి చెందిన కాల్వ శ్రీనివాసరావు అనే వ్యక్తి సెల ఫోన్‌కు బానిసగా మారి నాలుగు సంవత్సరాల నుంచి స్మార్ట్ ఫోన్‌లోనిప్లే స్టోర్ నుంచి మెసెంజర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని అందులో అశ్లీల చిత్రాలు, వీడియోలు చూసేవాడని అన్నారు. సదరు వ్యక్తి ఈ అశ్లీల వీడియోలను, చిత్రాలను 2022 సంవత్సరం సెప్టెంబర్ నెలలో బాలలకు సంబంధించిన అశ్లీల వీడియోలు చూడటమే కాకుండా వాటిని మెసెంజర్ యాప్ కలిగి ఉన్న ఇతర గ్రూప్‌లకు పంపించడం చేశాడని ఇది సైబర్ సెక్యూరిటీ అధికారులు గుర్తించి హుజూర్‌నగర్ పోలీస్‌లకు సమాచారం ఇచ్చారని తెలిపారు. సదరు కేసులో పూర్తి స్థాయిలోశ్రీనివాసరావును అదుపులోకి తీసుకొని విచారించగా తప్పు ఒప్పుకున్నాడని అతని వద్ద నుంచి సెల్‌ఫోన్, సిమ్‌కార్డు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. సామాజిక మాధ్యమాలను సెల్‌ఫోన్ ద్వారా ఉపయోగిస్తున్న నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ప్రజలను హెచ్చరిస్తూ సామాజిక మాధ్యమాలను అవసరం మేరకే మంచి పనులకు ఉపయోగించుకోవాలని, అశ్లీల చిత్రాలు ముఖ్యంగా మైనర్ బాలల చిత్రాలు చూడటం చట్టప్రకారం నేరమని, అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ చరమందరాజు తెలిపారు. కావున ఈ విషయంలో ప్రజలు ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థులను, యువకుల ను గమనిస్తూ అలాంటి చర్యలకు పాల్పడకుండా జాగ్రత్తపడాలని ముఖ్యంగా సెల్‌ఫోన్ల ద్వారా వచ్చే లింక్‌లు, లోన్‌యాప్‌ల జోలికి వెళ్లవద్దని సిఐ హెచ్చరించారు.

# రైల్వే ట్రాక్ పై వ్యక్తి మృతదేహం లభ్యం

వలిగొండ ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



రైల్వే స్టేషన్ల మధ్య రైలుపట్టాల పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది, రైల్వే పోలీసులు తెలిపిన వివరాల సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి రైలు పట్టాల పక్కన పడి మృతి చెందగా సమాచారం అందగా సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతుడు నలుపు రంగు ఫుల్ టీ షర్ట్, సిమెంట్ కలరు పాయింట్ ధరించి ఉన్నాడని, మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో నల్లగొండ రైల్వే స్టేషన్ సూపరిండెంట్ నవీన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. మృతుని గురించి ఏమైనా సమాచారం తెలిస్తే ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ నల్గొండ ఎస్సై ఫోన్ నెంబర్: 8712658595 కు సమాచారం తెలియజేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



*కోదాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ రైతులకు సూచించారు. మంగళవారం చిమ్మిరియాల పిఏసిఎస్ పరిధిలోని నల్లబండగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. రైతులు వర్తకుల దగ్గరికి వెళ్లకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు సంబంధించి నగదు రైతుల ఖాతాలలో వెంటనే జమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్, సొసైటీల చైర్మన్లు కొత్త రఘుపతి, ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, సీఈవో జై కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



*అనంతగిరి ఏప్రిల్ 08 ప్రభాత వార్త:*

పభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొను గోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ హిమబిందు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని శాంతినగర్,అనంతగిరి,కొత్త గోల్ తండా,అమీనాబాద్ త్రిపురవరం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ ప్రారంభించి మాట్లాడారు రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసు కోవాలని తెలిపారు.రైతుకు అండగా ఉంటానని,ఏ చిన్న సమస్య తలెత్తినా ఫోన్ చేస్తే స్పందిస్తానని హామీ ఇచ్చారు.సన్నవడ్లకు క్వింటా లుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని,ఎవరూ ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు.కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేప ట్టినట్లు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని రైతులను కోరారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని రైతులకు ఆయన సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల పంట రుణాలను మాఫీ చేసిందన్నారు.పెట్టుబడి కోసం రైతు భరోసా అందించడంతోపాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో అధికారులు ఏపిఎం లక్ష్మి, నాయకులు గోపాల్ రెడ్డి,కొత్తపల్లి వాసు,ముండూరు వెంకటేశ్వరరావు,బాబు నాయక్,డేగ కొండయ్య,ముత్తినేని కోటేశ్వరరావు,స్వరూప వెంకట్ రెడ్డి,లింగారెడ్డి, సీసీలు లక్ష్మి, యేసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఏప్రిల్ 08 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహామూర్తి, బద్రి

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



*చిలుకూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

చిలుకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురి లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండు చె కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి మరియు పలువురు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి పుల్లారావు మండల పార్టీ అధ్యక్షుడు గీత వెంకటేశ్వర్లు పిన్ రాతి హనుమంతరావు రమేషు గన్న అశోకు శిలువేరు తహసిల్దార్ ధ్రువ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వాసికి డాక్టరేట్.

*కోదాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*



కోదాడ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కవ్వంపల్లి జ్యోతిర్మయి రాణి కి ఉస్మానియా విశ్వవిద్యాలయం గణితశాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆమె మంగళవారం తెలిపింది. " స్ట్రెయిన్ ఫిక్స్డ్ అండ్ కపుల్డ్ ఫిక్స్డ్ పాయింట్ థీరమ్స్ ఇన్ వేరియస్ టైప్స్ ఆఫ్ మెట్రిక్ స్పేసెస్ విత్ అప్లికేషన్స్" అనే అంశంపై ప్రొఫెసర్ వి. నాగరాజు పర్యవేక్షణలో థీసిస్ సమర్పించినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. డాక్టర్ కవ్వంపల్లి జ్యోతిర్మయి రాణి ప్రస్తుతం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆమెను అభినందించారు.

## భగవద్గీత పఠనంలో బంగారు పతకం



*కోదాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*

నిర్విరామంగా 18 అధ్యాయాలు 700 శ్లోకాలు. పట్టణానికి చెందిన కనమర్లపూడి స్వప్న భగవద్గీత పారాయణ పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించింది. ప్రతి ఏటా మైసూరులోని శ్రీ గణపతి సచ్చిదానంద అవధూత దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే భగవద్గీత పారాయణ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే 18 అధ్యాయాలు 700 శ్లోకాలను నిర్విరామంగా పారాయణం చేసి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం గెలుచుకుంది. కాగా మంగళవారం హైదరాబాద్ లోని దిండిగల్ లో గల దత్త ఆశ్రమంలో శ్రీ సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ ను అందుకున్నారు. పట్టణానికి చెందిన పలువు ఆర్యవైశ్య ప్రముఖులు స్వప్నను అభినందించారు.

## ఈనెల 11న బార్ అసోసియేషన్ ఎన్నికలు

*కోదాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*

ఈనెల 11న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ,జాయింట్ సెక్రటరీ, లైబ్రరీ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్, లేడీ రిప్రజెంటేటివ్ తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పదవులకు 2025 నుండి 2026 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకునేందుకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని, నామినేషన్ల ఉపసంహరణ మంగళవారంతో ముగిసిందన్నారు. అనంతరం తుది జాబితా ప్రకటించి ఈనెల 11న ఎన్నికలు నిర్వహిస్తామని సహాయ ఎన్నికల అధికారులు మంద వెంకటేశ్వర్లు, మాధవరపు రామకృష్ణాలు తెలిపారు.

హెల్ప్ లైన్ డెస్క్ తో 220 దరఖాస్తు స్వీకరణ మునగాల ఏప్రిల్ 8 ప్రభాతవార్త మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ లైన్ డెస్క్ తో 220 దరఖాస్తులు అందుకున్నట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ శక్తి స్కీము కు నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పనకు దరఖాస్తులు ఈనెల 14 వరకు స్వీకరించనున్నామన్నారు . ఈ అవకాశాన్ని ఆన్లైన్ చేసిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు




## భారమైన గ్యాస్ ధర పెంపు

*నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వము గ్యాస్ ధర పెంచి ప్రజలపై భారం మోపిందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తుండగా కేంద్ర ప్రభుత్వము 50 రూపాయలు పెంచడం సరైంది కాదన్నారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడంతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడిందన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని మహేందర్ గౌడ్ కోరారు.

## కూలి పెంపునకు డిమాండ్

*నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*

పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలి రేట్లు పెంచాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. నిత్యవసర వస్తువుల ధరలు 11!! పెరిగితే ఉపాధి కూలీ రేటు రెండు శాతం మాత్రమే పెంచడం అన్యాయం అన్నారు. కూలి రేట్లు రోజుకు 7 రూపాయలు మాత్రమే పెంచడం పేదలను అవమానపరచడమే అవుతుందన్నారు. 6 గ్యారంటీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవ్వడంలో జాప్యం చేస్తుందన్నారు. ప్రభుత్వము పేద కూలీలకు వెంటనే 12 వేల రూపాయలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

*నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*



గత మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని, పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు మంగళవారం ఎంపీడీవో దాసరి సంజీవయ్యకు వినతి పత్రం అందజేశారు. 2025 సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వినతిపత్రం అందించినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. నెలవారీగా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అధికారులు స్పందించి వెంటనే బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

*నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*



మండలంలోని చాకిరాల గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీని గ్రామ శాఖ అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరావు , సీనియర్ నాయకులు రాంపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది .యూత్ అధ్యక్షులుగా మేకపోతుల స్వామి బాబు ఉపాధ్యక్షులుగా చేకూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నూక పొంగు సతీష్, కార్యదర్శి మొగలగాని నాగేశ్వరావు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ఉత్సాహంగా పాల్గొని పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు నూక పంగు వెంకటేశ్వర్లు, చేకూరి శివ, మాతంగి శ్రీను, యాతకుల రాజేష్, రెడ్డి సైదయ్య, మొగలగాని వెంకన్న, చిర శ్రీను, చేకూరి నరేష్, బండారు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మండలంలోని పోతిరెడ్డిపల్లి, రాయిపల్లి గ్రామాలలో ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి, జెట్ట ధనంజయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యంను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్, జక్కు మల్లారెడ్డి, ఇంద్రాల బిక్షం, కడకంచి కుమార్, కన్నయ్యబోయిన దశరథ, రాయిపల్లిలో మండల కాంగ్రెస్



పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, మాజీ సర్పంచ్ జెట్ట శ్రీశైలం, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరకాల అంజయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని సిద్ధులు గౌడ్, మాజీ ఎంపిటిసి ఇందిరాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త



## శివాజీ విగ్రహ కరపత్రాల ఆవిష్కరణ

**ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఈ నెల 13 వ తేదీన ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున శివాజీ అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు, అధికారులు, మండల ప్రజలు, యువజన సంఘాల సభ్యులు హాజరై విజయవంతం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, గ్రామ పెద్దలు, యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలి

**రామన్నపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల స్థాయి సదస్సు లక్ష్మీ శ్రీ నరసింహ స్వామి మినీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించారు. అంతకుకు ముందు మండల వ్యాప్తంగా రజకులు భారీ సంఖ్యలో చాకలి ఐలమ్మ సేవలను కొనియాడుతూ ర్యాలీ చేపట్టి అనంతరం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురైన రజకవృత్తిదారుల రక్షణ కోసం యువతరం ముందుండాలి అని అన్నారు. ఏళ్ల తరబడి వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న రజకులు వెనుకబడి పేదరికంలోనే మగ్గుతున్నారని, వృత్తిలోకి అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించి వేల కోట్ల రూపాయలు అర్జిస్తున్నాయని గుర్తు చేశారు. గ్రామీణ ముఖ్య వృత్తుల్లో రజక వృత్తి ప్రధానమైనదనీ, లాండ్రీ, వాషింగ్ మిషన్, ఐరన్ లాంటి పనులలో అదునాతన పోకడలను సంతరించుకుంటున్నా ప్రభుత్వాల నుండి ప్రోత్సహాకం అందడం లేదని విమర్శించారు. రజకులకు జీవో 2ప్రకారం 250యూనిట్ల పథకం కింద ఇస్త్రీ చేసే వృత్తిదారులకు విద్యుత్ బకాయిలు ప్రతినిలా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిల ,గురుకులాలు హాస్టల్లో ,పోలీస్ బెటాలియన్లు ,వివిధ దేవస్థానాలు ,ప్రభుత్వ వసతి గృహాల్లో కాంట్రాక్టు రజక సొసైటీలకే ఇచ్చే విధంగా జీవో నెంబర్ 102 అమలు చేయాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన విధంగా రజక వృత్తిదారులకి వ్యక్తిగత రుణాలు



10 లక్షలు అందివ్వాలని, గ్రామాల్లో గతంలో కేటాయించిన ఇనాం, అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలని, వెంటనే పాలకవర్గాలను నియమించి బీసీ రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణ చేసి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ,అన్యాక్రాంతమవుతున్న ధోబి గాట్లను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి,మండల అధ్యక్షులు కొండూరి శంకర్, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం,పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్,బోనగిరి శ్రీను,అక్కెనపల్లి లింగయ్య,అక్కెనపల్లి సైదులు,నడిగోటి రమేష్,బాసాని దుర్గమ్మ, పొట్లచెర్వు శంకరయ్య, గంప సత్తయ్య, దావనూరు గోపాల్, నాంపల్లి బిక్ష మ్మయ్య,నడిగోటి పాండు తదితరులు పాల్గొన్నారు.

## మృతునికుటుంబానికి అండగా నిలిచిన కోక బిక్షం

**మోత్కూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన నూతి లింగస్వామి ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ఆర్ఎంపీ వైద్యుడు బి.ఆర్. ఎస్ జిల్లా నాయకుడు కోక బిక్షం మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కోకభిక్షాన్ని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సు మల్లేశం నూతి రేణుక, మన్నె వెంకటయ్య, మన్నే బాలకృష్ణ, జినుకల రాజు, మన్నె కిషోర్, బీసు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**రామన్నపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మునిపంపుల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, పాఠశాల అభివృద్ధికి తోడ్పడే స్థానిక నాయకురాలు దేవీ రెడ్డి సావిత్రమ్మ లు సూచించారు మంగళవారం గ్రామంలో అఖిలపక్ష నాయకులతో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంట్లో ఉన్న బడి ఈడు పిల్లలను, వారి తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ బడిబాట ద్వారా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అజయ్ ఎంపీటీసీ సభ్యులు పారిజాత, సాయి సేవా భారతి సంస్థ అధ్యక్షుడు మన్నెం పద్మా రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, భాస్కర్, ధనమ్మ, మహేశ్వరి లతోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ధర్మేందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**మోత్కూర్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



మోత్కూర్ మండలంలోని దాచారం గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నే వూరి ధర్మేందర్ రెడ్డి తల్లి నే వూరి పిచ్చమ్మ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, తన్నీరు హరీష్ రావు మంగళవారం పరామర్శించారు. పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ధర్మేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కే ప్రభాకర్ రెడ్డి టిఆర్ఎస్ యాదాద్రి భువనగిరిజిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామా మల్లేశం,మోత్కూర్, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాత్, అండెం రజిత రాజిరెడ్డి, పడమంచి వస్తాదు, మహిళా నాయకులు దబ్బేటి శైలజ, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

**రామన్నపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



నిత్యం ధరలు పెంచుతూ పేదలపై బిజెపి ప్రభుత్వం పెనుబారాలు మోపుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య అన్నారు. కేంద్రం పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సుభాష్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పేదలు వాడుకునే గ్యాస్ నిత్యవసర సరుకుల్ని రోజురోజుకు పెంచుతూ సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు. ఎన్నికలు రాగానే ధరలు తగ్గించడం, ఎన్నికలు అయిపోగానే పెంచడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, వడ్డెబోయిన వెంకటేశం,మండల కమిటీ సభ్యులు గన్నపైన విజయభాస్కర్, నీలా అయిలయ్య,గంటెపాక శివకుమార్, మునికుంట్ల లెనిన్, కొమ్ము అంజయ్య ఆమనగంటి స్వామి, పుట్టల ఉదయ్ కుమార్, ఆముద ఆంజనేయులు, బూడిద బిక్షం, కన్నబోయిన రాజాలింగం, మేడి ముకుంద, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ మండల క్రియాశీల సభ్యుల సమ్మేళనం

మర్రిగూడ,8ఏప్రిల్,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ మర్రిగూడ కార్యాలయం నుందు మండల క్రియాశీల సభ్యుల సమ్మేళనం మండల అధ్యక్షులు పి.రాజేందర్‌నాయక్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణుకుమార్ పాల్గొని మాట్లాడారు. 6,7 తేదీల్లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ జెండా పండుగ నిర్వహించిన అనంతరం 10,11,12న గావ్ చలో అభియాన్-బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. ఈ తేదీల్లో గ్రామాల్లో రాష్ట్ర,జిల్లా,మండల క్రియాశీల సభ్యుల నాయకులు తప్పకుండా పర్యటించాలని కోరారు.అనంతరం ఈ నెల 14నుండి 25వరకు ప్రతి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్స వాలను నిర్వహించాలన్నారు.అదేవిదంగా ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం



ఇచ్చిన హామీలను,6గ్యారెంటీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు గ్యార గోపాల్,వెనేపల్లి శ్రీనివాసరావు ,గ్యార యాదగిరి, మండల నాయకులు కేసరి రవీందర్‌రెడ్డి,పగిళ్ల లింగస్వామి, ముత్యంరెడ్డి, సిలివేరు వెంకటేష్,గ్యార రామలింగం,జిల్లా కిషోర్, పంగయాదయ్య, కుమరాస్వామి, శోభన్‌బాబు, నరసింహచారి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

....ఎంఈవో సుధాకర్‌రెడ్డి




చండూరు,8ఏప్రిల్,ప్రభాతవార్త: వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను ప్రభుత్వ పాఠశాలల్లో పెంచాలని మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోగల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విదంగా, పాఠశాలల పటిష్టతకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు కృషి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఎడ్ల భిక్షం,కొండాపురం యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు, నెర్మటయుపిఎస్‌ప్రధానో పాధ్యాయులు దోటి మదుమోహన్ పాల్గొన్నారు.

# సన్నబియం పంపిణీ,పేదల సంబురం

## ...మాచన రఘునందన్

మర్రిగూడ,8ఏప్రిల్,ప్రభాతవార్త:



ప్రజాపంపిణీ వ్యవస్థ సన్నబియ్యం సరఫరా చేయడంపట్ల లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.మంగళవారం ఆయన మర్రిగూడలో చౌకదుకాణాలవద్ద రేషన్ తీసుకున్న లబ్దిదారుల నుండి అభిప్రాయం సేకరించారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ ప్రజలు కొందరు గతంలో రేషన్ బియ్యం వినియోగించుకున్నప్పటికీ ,మరికొందరు పలు కారణాలవల్ల అధిక ధరకు అమ్ముకున్న ఉదంతాలుఎన్నో ఆయా ప్రాంతాల్లో నమోదైన కేసులను పరిశీలిస్తే తెలుస్తుందన్నారు.కాగా ఉగాదినుంచి రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయడవల్ల రేషన్ బియ్యం మాఫియాకు చెక్ పెట్టగలిగామని అన్నారు.చౌక దుకాణాల ద్వారా దొడ్డు బియ్య అమ్మినన్ని రోజులూ అక్రమార్కులు దందా చేసుకునేవారిని, ఇప్పుడు లబ్దిదారులకు సన్నబియ్యం ఇవ్వడంపట్ల ఒకింత ఆనందం,ఒకింత ఆశ్చర్యంకూడా వ్యక్తం చేస్తున్నారని రఘునందన్ వివరించారు.సన్నబియ్యం నాణ్యతపరంగా కూడా సూపర్‌ఫైన్ క్వాలిటీ అని జనబాహుళ్యం పబ్లిక్ టాక్‌గా ఉందని అన్నారు.ఇక తాము బియ్యం అమ్ముకునే ప్రసక్తి లేదని,జనం ఖరాఖండిగా చెప్తున్నారని తెలిపారు. సన్నబియ్యం అన్నంకూడా మంచిగా ఉందన్న సంతృప్తి లబ్దిదారులు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

...డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు,8ఏప్రిల్,ప్రభాతవార్త: మునుగోడు మండలంలోని మునుగోడు, కొరటికల్, గూడపూర్ పులిపలుపుల ఊకొండి,కచలాపురం గ్రామాల్లో ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తాలు,మట్టిపెల్లలు లేకుండా వడ్లు ఆరబెట్టుకుని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320ధర పొందాలన్నారు. సన్నవడ్లు పండించే రైతులకు రూ.బోనస్ అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చండూరు



వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోటి నారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్లు,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపిటిసిలు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# పోషణపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలి

....సిడిపివో లావణ్యకుమారి



చండూరు,8ఏప్రిల్,ప్రభాతవార్త: పోషణ పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిడిపివో లావణ్యకుమారి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.సిడిపివో లావణ్యకుమారి ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీనుండి 22 వరకు పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలకు రక్తహీనతపై అవగాహన,ఎండాకాలంలో తీసుకుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతలు,మహిళలు రక్త హీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన పోషక విలువలు ఆహారం గురించి వివరించారు.పండ్లు , ఆకుకూరలు,మొలకెత్తిన గింజల్లో పోషక విలువలు ఉంటాయని తెలిపారు.ఈ నెల 22 వరకు నిర్వహించే పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో బండి యాదగిరి,డిపివో,ఐసిడిఎస్ అంగన్వాడీ సూపర్వైజర్‌లు ,అంగన్వాడీ టీచర్లు,ఎపిఎం,మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్,హెల్త్ సూపర్వైజర్‌లు,ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల ఆంధోళన

గట్టుప్పల్,8ఏప్రిల్,ప్రభాతవార్త:



అంతంపేట గ్రామం నుండి తమ పాఠశాల గేటువరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి వర్షాకాలంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం పాఠశాల ముందు మట్టిరోడ్డుపై ఆంధోళన చేపట్టారు.స్థానిక ఎమ్మెల్యే నిధులనుండి అంతంపేటలో చేపట్టి సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా కనీసం కొంతమేరకు తమ పాఠశాల వరకు సిసిరోడ్డు నిర్మాణం చేపట్టేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు నినదించారు.ఈ ఆందోళనలో భాగంగా గ్రామంలో బిజెపి,సిపిఎం,కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.అయ్యి విద్యార్థులు తరగతి గదినుండి ధర్నా చేయడానికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు బయటికి పంపించడానికి అనుమతి ఇవ్వడం,నియమ నిబంధనలకు విరుద్దంగా ప్రవర్తించారని వాగ్వాదంలో ఒకరిపై ఒకరు దూషించుకోవడం కొసమెరుపు.విధులలో ఉండగా తరగతి గదులనుండి విద్యార్థులను బయటకు పంపడంపై జిల్లా ఉన్నతాధికారులు కూడా స్పందించినట్లు విశ్వసనీయ సమాచారం.

# పోషణపక్షం కార్యక్రమంపై సమావేశం

మునుగోడు,8ఏప్రిల్,ప్రభాతవార్త:



మునుగోడు మండలం ఎంపిడివో కార్యాలయంలో పోషణ్ పక్షం సందర్భంగా మంగళవారం మండల కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిడిపివో లావణ్యకుమారి పోషణ్ పక్షం షెడ్యూల్ వివరించారు.ఈ నెల 8నుండి 22వ తేదీవరకు అన్ని గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో లయన్ డిపార్ట్‌మెంట్స్ అంతా కలిసి పోషణలోపాల నివారణకోసం కృషి చేయాలని అన్నారు.గర్భిణీలు,బాలింతలకు రక్తహీనత నివారణ,పోషకాహారం,బిడ్డ మొదటి వెయ్యిరోజుల ప్రాముఖ్యత విషయాలపై,తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు.పక్షం రోజులలో చేయాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో శాంతకుమారి, ఎంఈవో మల్లేష్,డిటి నరేష్; ఎంపివో స్వరూపరాణి,మండల వైద్యాధికారి మాధురి,ఎపివో నాగరాజు, ఏసిడిపివో వెంకటమ్మ,సూపర్వైజర్‌లు ఎం.శివేష, ఎం.నాగమణి, మండలం లోని పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, పద్మ ,విక్టోరియా,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు పర్యవేక్షించిన జిల్లా అధికారులు

మర్రిగూడ,8ఏప్రిల్,ప్రభాతవార్త: మండలంలో ఆయా గ్రామాల్లో ఉపాధిపనులను జిల్లా సంబందిత అధికారులు మంగళవారం పర్య వేక్షించారు. మండలంలోని కమ్మగూడ, లంకలపల్లి గ్రామాల్లో



ఉపాధి ల్యాండ్ లెవలింగ్, నర్సరీ పనులను పరిశీలించారు.ఈ కార్య క్రమంలో అడిషనల్ పిడి కె.నవీన్‌కుమార్,ఏపిడి డా. యామిని,ఎంపిడివో జిసి మున్నయ్య, ఈసి వివేక్,టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు, ఏపివోలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల కళ్ళలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 8** నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం [illegible] మార్కెట్ ప్రారంభించి, [illegible] నిధుల నుండి మంజూరైన సి సి రోడ్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే ,స్థానిక కాంగ్రెస్ నేత తీబిళి ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు ఈకార్య క్రమంలో [illegible] చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు ,గ్రామ ప్రత్యేక అధికారి పెగళ్ళపాటి శ్రీనివాస్ రావు ,గ్రామపంచాయతీ కార్యదర్శి పల్స రజిత ,పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం ,గ్రామపార్టీ బాధ్యులు పూల శ్రీకాంత్ ,డైరెక్టర్స్ బచ్చుపల్లి బుజంగరావు ,గొడ్డేటి సైదులు యాదవ్ , నకిరేకంటి నరేందర్ ,బొల్లెద్దు లక్ష్మయ్య ,పాలసంఘం చైర్మన్ చింతల



ముత్తయ్య ,రేషన్ డీలర్ బచ్చుపల్లి మొనెందర్ రావు ,నర్సింగ్ వెంకన్న [illegible] జాతీయ నాయకులు నకిరేకంటి అంజయ్య,మాజీ ఉప సర్పంచ్ చింతల శ్రీను ,మాజీ వార్డు సభ్యులు పోలగోని రాములు,పెరు మాళ్ళ నాగయ్య ,మాజీ [illegible] సభ్యులు బచ్చుపల్లి పద్మారవిందర్ రావు,గుండాల సోమయ్య , గ్రామ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం...సంతృప్తిగా భోజనం

### లబ్ధిదారుడి ఇంట్లో మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే వేముల భోజనం



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం పేదలకు చౌకధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో ప్రతి కుటుంబం సంతృప్తిగా భోజనం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో పట్ల జనార్ధన్ మోనిక అనే లబ్దిదారుడికి ప్రభుత్వం అందజేసిన సన్న బియ్యంతో వండిన భోజనం ఏర్పాటు చేయగా... ఆయన ఇంట్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి ఆయన భోజనాన్ని భుజించారు. అనంతరం వారు జనార్ధన్ మోనిక దంపతులతో మాట్లాడుతూ బియ్యం నాణ్యతగా ఉన్నాయా ? అని అడిగారు. అన్నం బాగుందని వారు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పేదవాళ్లకు ఎంతో మేలు చేస్తుందన్నారు. గతంలో లబ్ధిదారులు దొడ్డు బియ్యం తినలేక దళారులకు అమ్ముకుని ,మళ్ళీ సన్నబియ్యం కొనుక్కుని తినే పరిస్థితి ఉండేదన్నారు. గతంలో ఆపథకం దళారులకు మాత్రమే మేలు చేసేదని పేర్కొన్నారు. పేదవారు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సన్నబియ్యం పథకం ప్రారంభించడం జరిగిందని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం పేదవాళ్లకు మేలు చేసే ప్రభుత్వంగా పని చేస్తుందని తెలిపారు. సన్నబియ్యం పథకాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్న రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఉన్నతాధికారులను ఆయన అభినందించారు. ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీపై పేదలకు ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినా తమ పార్టీ ఎన్నికల హామీ మేరకు సుమారు రూ.4 వేల కోట్లకు పైగా వెచ్చించి సన్న బియ్యం అంది స్తోందన్నారు. ప్రతి నెలా ఒక వ్యక్తికి రూ.300 చొప్పున వెచ్చిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, చిట్యాల పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, తహశీల్దార్ కృష్ణా నాయక్, ఎంపీడీవో ఎస్పీ. జయలక్ష్మి ౖ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ ౖ నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి నాయకులు అద్దెల లింగారెడ్డి, అద్దెల నర్సిరెడ్డి, చెరుకు సైదులు, జనపాల శ్రీను, ఆవుల సుందర్, లింగ స్వామి, పాకాల దినేష్, బొడ్డు శ్రీను, మేడబోయిన శ్రీను, గుత్తా రవీందర్ రెడ్డి, మర్రి శ్రీకాంత్, మర్రి రమేష్, హరి ప్రసాద్, జానయ్య, గోపాల్, వెంకన్న, కుమార్ తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

### వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల 8** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మి కులు ఎంపీడీవో గారికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లా డుతు చాలీచాలని వేతనాలతో అర్ధ అకలితో కార్మికులు పనిచేస్తున్నా రని నెల నెలకు వేతనాలు రాకుండా పెండింగ్లో వేతనాలు ఉండడం వల్ల ఇల్లు గడవని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరివీడి ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం కై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శ్రీను,మండల అధ్యక్షుడు మంద ఎల్లయ్య, మండల నాయకుడు మంద శంకరయ్య,గోసుల వెంకటేష్,శేపూరి యాదయ్య, మంద ఎల్లమ్మ,లింగాల నర్సమ్మ, పురం యాదయ్య,ఏపూరి ఎల్లమ్మ, కొత్తూరు శంకరమ్మ, కోసుల పద్మ, లింగాలయశోద,జిల్లా పవిత్ర, కందుకూరు పద్మ,తదితరులు పాల్గొన్నారు




## దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 08, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర నాయకులు గోలి ప్రభాకర్ విమర్శించారు. మంగళ వారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగుల నుండి వివిధ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ఆయన స్వీకరించి మాట్లాడారు. దివ్యాంగులకు ప్రతి నెల పింఛను రూ.6 వేలు, చేయూత కింద రూ.4 వేలతో పాటు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన సీఎం అధికారంలోకి వచ్చి 15నెలలు గడిచినా ఇంతవరకు నెరవేర్చ లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన దివ్యాంగుల నుండి దరఖాస్తులను సేకరించి త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి అందజేసి హామీలను అమలుచేసేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసి హక్కులు సాధించుకుందామని ఆయన దివ్యాంగులకు భరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ కార్యకర్తలు గరిషె శేఖర్, రెడపాక వసుమతి, వలిగొండ మేఘన, బాతరాజు మహేష్, బుస్సు నారాయణ, మారగోని భాగ్యలక్ష్మి ౖ తదితరులు పాల్గొన్నారు.




## నాసా స్పేస్ కాంటెస్ట్లో న్యూ విజన్ విద్యార్థులు ప్రతిభ

*నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 8*



నాసా వారు నిర్వహించిన స్పేస్ కాంటెస్ట్ లో తమ పాఠశాలకు చెందిన 33 మంది విద్యార్థులు నాసా నుండి ప్రశంస పత్రాలు మరియు బహు మతులు గెలుపొందారని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బి. అశోక్ కుమార్ తెలియజేశారు తమ పాఠశాలలో చదువుతున్న ఎనిమిదవ మరియు తొమ్మిదవ తరగతిలో విద్యార్థులు మొత్తం నాలుగు గ్రూపులుగా విడిపోయి నాలుగు నెలల పాటు జరిగిన ఈ స్పేస్ కాంటెస్ట్ లో మొత్తం నాలుగు ప్రాజెక్టులు1. స్పేస్ డేబ్రిస్. 2. ట్రాపిస్ట్ 3. లైఫ్ ఇన్ స్పేస్ మరియ్యు4. స్పేస్ ఆర్కిటెక్టర్ టాపిక్స్ మీద విద్యార్థులు వారి రీచార్సు ను నాసాకు పంపించడం జరిగింది. ఈ నాసా సైన్స్ ప్రాజెక్ట్ రూపొందించడంలో సైన్స్ ఉపాధ్యాయులు గైడ్ గా వ్యవహరించాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు మొత్తం 33 మంది విద్యార్థులు వివిధ అంశాలలో నాసా వారిచే సత్కరించబడ్డారు అని ఇది మా తమ పాఠశాలకు ఎంతో గర్వకారణంగా ఉందని పాఠశాల యజమాన్యం తెలియజేశారు ఈ గొప్ప విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ లు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు

## గర్భిణీలు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలి

*చిట్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*



గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఎంపీడీవో విజయ లక్ష్మి ౖ సూచిం చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఐ సి డి ఎస్ మును గోడు సి డి పి ఓ లావణ్య ఆధ్వర్యంలో పోషణ పక్ష , పోషణ అభియాన్ కన్వెన్షన్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ నెల 8 నుండి 22 వరకు మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో పోశన పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, ఏపీఎం పద్మ, సూపర్డెంట్ మనోహర్, వెంకటమ్మ, సునీత తదితరులు ఉన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ నిరసన

*చిట్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు, పెట్రోల్ డీజిల్ పైన రెండు శాతం పన్ను పెంచడాన్ని వ్యతిరేకిసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చిట్యాల కనకదుర్గమ్మ సెంటర్ దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గు తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనేకమార్లు ధరలు పెంచుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడడం జరుగుతుందని విమర్శించారు. తక్షణమే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, మండల నాయకులు బొలుగురి లింగయ్య, ఎస్కే షరీఫ్, వెంపటి శ్రీనివాస్, దేశ గాని బాలరాజు, గుండాల సత్తయ్య, పి. దేవేందర్, నర్రా శేఖర్ రెడ్డి జే.స్వామి పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఏప్రిల్ 8 ప్రభాతవార్త తిప్పర్తి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రసవాలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు మంగళ వారం ఆమె తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి నూటికి నూరు శాతం హాజరు ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, సమస్యలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మమత ద్వారా అడిగి తెలుసు కున్నారు. పి హెచ్ సి బిల్డింగ్ పురాతనమైందని, కొత్త భవనం మంజూరు చేయాలని, అలాగే ప్రస్తుతం ఉన్న ప్యూరిఫైయర్ తాగునీటి యంత్రం సరిగా పనిచేయడం లేదని, డెలివరీ చేసేందుకు టేబుల్లు, ఆటో క్లేవ్స్ తదితర పరికరాలు కావాలని డాక్టర్ మమత జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, జిల్లా కలెక్టర్ వాటిని మంజూరు చేసేందుకు అంగీకరించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా డెలివరీలతో పాటు, పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కు , సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ను ,లైబ్రరీని పరిశీలించారు. కాగా మోడల్ స్కూల్ లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు విషయమై ఆమె మోడల్ స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భకేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఏప్రిల్ 8 ప్రభాత వార్త తిప్పర్తి కేంద్ర ప్రవేశపెట్టిన ప్రభుత్వ



పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర నాయకులు నూకల వెంకట నారాయణ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రతి బూతులో జరగాలని స్థానికంగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని నరేంద్ర మోడీ గారు కరోనా సమయం నుండి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఒక్కో వ్యక్తికి 5 కిలోల బియ్యం ఉచితంగా అందించడం జరుగుతుంది అని ఇది ప్రజల్లోకి తీసుకెళ్లాలని వక్కు బోర్డు గురించి ప్రజలకు తెలియజేయాలని ప్రజా సమస్యలపై మరియు రైతు సమస్యలపై అనునిత్యం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను ఎండగట్టాలని మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తానని ఇవ్వలేదు అలాగే కళ్యాణమస్తు అని పెళ్లయిన ఆడపడుచులకు లక్ష రూపాయలు తులం బంగారం ఇవ్వలేదు రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరగలేదు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ప్రజల కు తెలియజేయాలని క్రియాశీల సభ్యులకు మండల నాయకు లకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంగూరు రవి .మండల్ నాయకులు పగిడోజు బ్రహ్మాచారి వడ్డే శ్రీనివాసరెడ్డి కొండూరు శ్రీనివాస్ మైనం మల్లయ్య మామిడి రాజు నాకేరెకంటి మహేష్ ఆవుల జానయ్య గంటకంపు నాగరాజ్ చింత సందీప్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సాయికిరణ్ రెడ్డి కుపాకుల దాసు బత్తిని మహేష్ పంపాటి బాలు శ్రీను దొడ్డి నాగరాజ్ మహేష్ మారగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు గా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడి ఎలా చదువుతున్నారని? భోజనం బాగుందా? అన్ని సౌకర్యాలు సౌకర్యాలు బాగున్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ప్రశ్నించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని, అలాగే నాణ్యమైన భోజనం ఇవ్వాలని, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, మండల అధికారులు, తిప్పర్తి తాసిల్దార్ పరశురాములు. ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు

# రైతులు ఆర్థిక బలోపేతానికి కృషి

### పాశం రామ్ రెడ్డి జూకూరి రమేష్

**ఏప్రిల్ 8 ప్రభాతవార్త తిప్పర్తి** రాష్ట్రంలో రైతులు ఆర్థిక బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నల్గొండ జడ్పీ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి మాజీ జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ లు అన్నారు. మంగళవారం తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామం లో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు . అదేవిధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో సర్వారం టు బుచ్చిరెడ్డిగూడెం బీటి రెన్యువల్ మంజూరు అయిందని త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సర్వారం టు మామిడాల బీటీ రోడ్డు ప్రపోజల్ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు త్వరలో రహదారి కూడా పనులు సాగుతాయని అన్నారు సర్వారం గ్రామ అభివృద్ధి కొరకు ఎస్సీ కాలనీ బీసీ కాలనీ డ్రైనేజ్ సమస్యను త్వరలో తీరుస్తామని తెలిపారు సర్వారం అభివృద్ధికి మీ తాజా మాజీ సర్పంచ్ పుల్లం బట్ల ప్రవీణ్ కుమార్ పనిచేస్తున్నాడని మంత్రి



సహకారం పూర్తిగా ఈ గ్రామానికి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి. తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్. ముత్తినేని శ్యాంసుందర్. పల్లె ఎల్లయ్య. జాకటి మోష .గుండు శ్రీను. ఆదిమూలం ప్రశాంత్. కుక్కల రమేష్ రెడ్డి. వెంకన్న .ధర్మేంద్ర. జేరిపోతుల నాగరాజుగౌడ్ సిహెచ్ఓ బిక్షమయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పోషణ సంరక్షణకు కృషి చేయాలి

### ఎంపీడీవో పి.జ్ఞాన ప్రకాష్ రావు

**కట్టంగూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** పోషణ అలవాట్లు కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షం సందర్భంగా మంగళవారం వివిధ ప్రభుత్వ శాఖలతో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు అధ్యక్షతన సమన్వయ సమా వేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమ ఉద్దేశాన్ని మండల సూపర్వైజర్లు పోషణ పక్షం షెడ్యూల్ ను వివరించారు. ఏప్రిల్ 8 నుండి 22వ తారీకు వరకు అన్ని గ్రామాలలో, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో గ్రామస్థాయి ఉద్యోగులందరితో కలిసి లోప పోషణను నివారించటం కోసం కృషి చేయాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. మొదటి వెయ్యి రోజుల గురించి తల్లి, బిడ్డలకు సరైన పోషణ సంరక్షణ గురించి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైద్యాధికారిణి బి.శ్వేత మాట్లాడుతూ బాల్యవివాహాలు, మేనరికపు వివాహాలు జరగకుండా గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. కాన్పుకి కాన్పుకి మధ్యలో సమయం పాటించాలని, అలాగే పోషణ పక్షంలో పిల్లలలో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ చింతమల చలపతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మావతి, శారదారాణి, ఏపీఎం కస్తూరాజు సైదులు, ఏపీఓ కడియం రామ్మోహన్, అంగన్వాడీ టీచర్లు ఎరుకల పద్మావతి, నర్సింగ్ చంద్రకళ, తొట్ల మంగమ్మ, మేకల బిక్షమమ్మ, శ్రీరామడుగు లలిత కుమారి, చింతల శోభారాణి, కక్కిరేణి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలి

**డిండి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆన్లైన్లో అప్లికేషన్ చేసిన ఫారం తో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, రేషన్ కార్డు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జతచేసి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లో ప్రతి ఒక్క లబ్ధిదారుడు మాన్యువల్ గా అందజేసి రికార్డులో నమోదు చేయించుకోవాలని, ఇప్పట వరకు 420 అప్లికేషన్లు వచ్చాయని ఎంపీడీవో ఎస్పీ వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శివానందం జూనియర్ అసిస్టెంట్స్ నవీన్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# గ్యాస్ వినియోగదారులు డీలర్ ను మార్చుకోవచ్చు

### పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తహసిల్దార్ మాచన రఘునందన్

**దేవరకొండ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:** గ్యాస్ సిలిండర్ల సరఫరా ఏజెన్సీ సేవలు సంతృప్తికరంగా లేక పోతే డీలర్ ను మార్చుకునే సౌలభ్యం వినియోగదారులకు ఉన్నదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తహసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.



మంగళవారం ఆయన దేవర కొండ లో మాట్లాడుతూ.. కొందరు డీలర్లు గ్యాస్ డెలివరీ బాయ్ ల అక్రమాలకు అడ్డు వేయక పోవటం వల్ల అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని రఘునందన్ తెలిపారు. అయితే గ్యాస్ ఏజెన్సీ ల సేవల పట్ల సంతృప్తి గా లేకున్నా డెలివరీ లో తీవ్ర జాప్యం ఉన్నయెడల, సంతృప్తికరమైన, మెరుగైన సేవల కోసం డీలర్ ను మార్చుకునే సౌలభ్యం వినియోగదారులకు ఉన్నదని రఘునందన్ వివరించారు. గ్యాస్ డీలర్ షిప్ అనేది లాభాపేక్ష తో కూడిన వ్యాపారం కానేకాదని, సేవా భావం తో కూడిన స్వయం ఉపాధి పథకం అని స్పష్టం చేశారు.

# పోషణ పక్షంపై సమీక్ష సమావేశం

చింతపల్లి,8ఏప్రిల్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణలో మంగళ వారం పోషణ్పక్షం కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఈనెల 8నుంచి 22 వరకు నిర్వహించే పోషణ్పక్షం కార్యక్రమంపై చర్చించారు. కిశోర బాలికలకు ,బాలింతలకు అందించే పౌష్టికాహారంపై అవగాహన కల్పించనున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోషణ్పక్షం కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమా కాంత్ శర్మ, ఎంపిడివో సుజాత, సిడిపివో సక్కుబాయి, ఏపిఎం విజయలక్ష్మి, వైద్యాధికారి శ్రీదేవి, సూర్వైజర్ పార్వతి, అంగన్వాడీ టీచర్లు పద్మ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఈఓ సందర్శన

కట్టంగూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం నల్లగొండ డిప్యూటీ సీఈవో బి శ్రీనివాసరావు పరిశీలించారు. సందర్భంగా 2020 21 నుంచి 202324 సంవత్సరాల రికార్డులను పరిశీలించి తగు సలహాలు సూచనలు అందజేశారు. రానున్న వేసవి నేపథ్యంలో గ్రామాల్లో మంచినీటి కొరత ఏర్పడకుండా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీ చింతమల్ల చలపతి తదితరులున్నారు.



# ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతంగా చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్**

*మునగాల ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణ వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోజువారీగా ఎంత ధాన్యం సేకరిస్తున్నారో తప్పకుండా రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. కొలత యంత్రాలు ,గని బ్యాగులు, ప్యాడి క్లీనర్స్ లను పరిశీలించారు. జాప్యం లేకుండా కొనుగోలును



వేగంగా చేపట్టాలని కేంద్ర నిర్వాహలకు సూచించారు. కోదాడ డివిజన్లో 68 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ప్రస్తుత సీజన్లో ఇప్పటికి 286 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు 212 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు 74 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఐకెపి ద్వారా 137 పిఏసిఎస్ వారి ద్వారా 127 మెప్మా 12 ఎఫ్ పి ఓ 10 మొత్తం 286 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సంబంధిత అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన అత్యధికారులపై చర్యలు తీసుకోనున్నామన్నారు. కేటాయించిన మిల్లుల వారిగా ధాన్యాన్ని దిగుమతి చేయాలని రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకునే విధంగా క్షేత్రస్థాయిలో పౌర సరఫరాల అధికారులు పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడేల గని బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ. సత్యనారాయణ ,ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్లు వి. ఆంజనేయులు, ఆజిద్ అలి,ఎంపిఓ రాజు, ఏఈఓ రేష్మ, సీఈఓ బసవయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధరల తగ్గింపుకై ప్రజా ఉద్యమం నిర్వహిస్తాం

*. కోదాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, లేనట్లయితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచిన నేపథ్యంలో నిరసన వ్యక్తపరుస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ సామాన్యులపై రోజురోజుకు వంట గ్యాస్ ధరలు పెంచుతూ పేద, మధ్యతరగతి రైతులపై మోయలేని భారాన్ని మోపుతుందన్నారు .కేంద్ర




,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ కింద 500 రూపాయలు సామాన్యుడి బ్యాంకు ఖాతాలో పడతాయని ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానం చేసిన ప్రభుత్వాలు నేటికీ 18 నెలలైనా ఆ వాగ్దానం అమలు చేయలేక పోగా తిరిగి గ్యాస్ ధరలు పెంచుతూ ప్రజలనుమోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ సీట్లు భారీగా పెంచుకొని పార్లమెంట్లో ఆధిపత్యంతో బిజెపి తన రాజకీయ ఎజెండాను అమలు చేయాలని చూస్తుందని, ఇట్లాంటి రాజకీయాలను ప్రజలు చూస్తూ ఊరుకోరని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని, ప్రజల పక్షాన సిపిఎం పార్టీ రాజీలేని పోరాటాలు చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు కలకొండ గురవయ్య, ఒట్టే యాదగిరి, గోవింద కృష్ణ, ఆర్ విజయ్, జి శ్రీను, ఎస్ కే సైదా, జానీ పాషా, బాబు ,వి శ్రీనివాస్ ,ఎం గురవయ్య, ఏ రవి ,లక్ష్మణ్ ,మధు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు ధాన్యం ధర తగ్గించడం సరైంది కాదు

*గరిడేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :*

మిల్లర్లు అందరూ సిండికేట్ అయి రైతులు పండించిన ధాన్యానికి ధర తగ్గించడం సరైంది కాదని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో రైతుల ధాన్యరాశులను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోలు చేసేందుకు మిల్లర్లు సిండికేట్ గా మారుతున్నారని విమర్శించారు. పాలకులు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని కేవలం మాటలకే పరిమితమయ్యారని ఆరోపించారు. రబీ సీజన్ వరి పంట కోతలు ప్రారంభ సమయంలో ధాన్యం ధర 2,600



రూపాయలు చెల్లించి, మూడు రోజుల అనంతరం 2,200 రూపాయలకు తగ్గించారని అన్నారు. రైతులు గత మూడు రోజులుగా ధాన్యం తీసుకెళ్లి మిల్లుల వద్ద పడి కాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మిల్లర్లు తేమశాతం సక్రమంగా లేదని సాగు చూపించి రోజురోజుకీ ధరల్లో కోతలు పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు రైతులు రవాణా ఖర్చులు కూడా భరించాల్సిన పరిస్థితి మిల్లర్లు కల్పించడం అన్యాయం అన్నారు. ఉగాది పండుగ అనంతరం రైతులు కోతలు ప్రారంభించగానే మిల్లర్లు మంచి రేటును అందించడంతో రైతులంతా మిల్లర్లపై ఆధారపడ్డారని తెలిపారు. దీన్ని గమనించి మిల్లర్లు సమయం చూసి ధాన్యం ధరను తగ్గించారని ఆయన ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సన్న వడ్లను క్వింటాకు 3000 రూపాయలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నందిపాటి మట్టయ్య, మండవ సైదులు, మల్సూరు, చామకూరి వెంకటప్పయ్య, నర్సిరెడ్డి, చిన్న వెంకన్న, శేఖర్, మల్లయ్య, శ్రీను, రాములు, పుల్లయ్య, వీరస్వామి, వెంకట్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*ఆలేరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

ప్రధానమంత్రి నరేంద్ర మోడి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవ మండల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ 1980లో ఏప్రిల్ 6 తేదీన స్థాపించిన పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ అంచలంచలుగా ఎదిగిందన్నారు. బిజెపి పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలే కారణమన్నారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకుంటూ కార్యకర్తలు పనిచేయడం వల్లనే నేడు కేంద్రంలో బిజెపి పార్టీ జెండా ఎగురుతుందని తెలిపారు. మోడీ పేద మధ్యతరగతి ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరే విధంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు.రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, కార్యక్రమ కన్వీనర్ బైరి




మహేందర్, జిల్లా కౌన్సిల్ నెంబర్ భోగ శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, నాయకులు సూదగాని రాజు, వడ్డేపల్లి కిషన్, ,యాదగిరి, కట్ట అమరేందర్ రెడ్డి ,కంతి రవి కాంగ్రాజు శ్రీనివాస్ ,గాజుల సారయ్య ,కృష్ణమూర్తి ,గాదె వాసు, కిషోర్, గిరిబోయిన పరశురాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలు లేకుండా నడుపుతున్న నవోదయ ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జెఏసి నాయకులు సోమగాని నరేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం పాఠశాలపై చర్య తీసుకోవాలని కోరుతూ ఎంఈవో సైదానాయక్‌కు నాయకులతో కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ సరైన సౌకర్యాలు లేకుండా గాలి, వెలుతురు లేని రేకులషెడ్డల్లో తరగతులు నడుపుతున్న పాఠశాలపై విద్యాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్య తీసుకోవాలని ఆయన కోరారు. ఈ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఉండాల్సిన ప్లే గ్రౌండ్, టాయ్‌లెట్స్, విశ్రాంతి గదులు వంటి వసతులు లేకుండా అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పట్టణంలో నడుపుతున్న అనేక పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం నిబంధనలు అ మలు కావడం లేదని అన్నారు. సంబంధిత అధికారులు ఈ విషయంలో నవోదయ పాఠశాలతోపాటు పట్టణంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో విద్యాహక్కు చట్ట ం ప్రకారం విద్యాబోధన, వసతులు ఉండేలా చర్యలు తీసుకొని విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. పాఠశాల విషయంలో త్వరలో జిల్లా, రాష్ట్ర స్థాయి విద్యాధికారులను, బాలల హక్కుల కమీషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బాదె నర్సయ్య,వినియోగదారుల సంఘాల డివిజన్ సె క్రటరీ పందిరి ఎల్లారెడ్డి,లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎద్దుల పోటీల ప్రారంభం

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 8:*

రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా నక్కగూడెం గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా!!నిర్వహించిన ఎద్దుల పోటీలను నియోజకవర్గ , స్థానిక గ్రామ సీనియర్ నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.!!ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నక్కగూడెం గ్రామం లో!!!గత 46 సంవత్సరాల నుండి పార్టీలకు అతీతంగా శ్రీరామ నవమి ఉత్సవాలను గ్రామ ప్రజలు ఐక్యత, సోదర భావం తో చక్కగా జాతర జరుపుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో మేళ్లచెరువు మాజీ ఎంపీపీ జామాచొక్క నాయక్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది నగేష్ రాథోడ్, నక్కగూడెం మాజీ సర్పంచ్ రవీందర్ జీవ్లా నాయక్, మాజీ ఎంపీటీసీ!!!లక్ష్మ బాబు నాయక్, మాజీ సర్పంచ్ బాదే ధనమ్మ కాశయ్య , మాజీ ఎంపిటిసి తోట అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ కందిబండ నరేష్, పెద్దోజు శంకరాచారి, దొంగరి రమేష్, దొంగరి సైదయ్య, గుగులోతు జగన వెంకటేశ్వర్లు, మాలవుతు చంద్రరావు, జెవిశెట్టి నాగయ్య, గుగులోతు నరసింహారావు గుగులోతు శ్రీను, గూగులోతు లాలు, గుగులోత్ నాగేశ్వరరావు, గుగ్గులోతు రుక్మన్, మాలావుతు రమణ వెంకటేశ్వర్లు,మాలావుతు సైదా, తోట వెంకటేశ్వర్లు, జెవిశెట్టి నాగేశ్వరరావు తదితరులు అధిక సంఖ్యలో నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిది

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 8 :*

రాజ్యాంగాన్ని రక్షి చుకోవాల్సిన బాధ్యత, రాజ్యాంగ సూత్రాలను నిలబెట్టుకోవాల్సి న బాధ్యత దేశంలోని ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు.. ఏఐసీసీ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జై భీం, జై బాపు , జై సంవిధాన్ అనే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగా పరిరక్షణ ప్రతిజ్ఞ చేసి , దేశానికి సేవలు అందించిన మహనీయులను స్మరించుకున్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తిరిగి ప్రజలకు రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తామన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని విమర్శించడం సరి కాదన్నారు.. అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి, అవమానించిన అమిత్ షా కేంద్రమంత్రి గా కొనసాగే అర్హత లేదని , ఆయన. వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు.. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్

# 13న జరిగే వక్ఫ్ మార్చ్‌ను విజయవంతం చేయాలి

## -కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ ఖలేద్‌సాఫ్ ఉల్లాహ్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

ఈనెల 13న హైద్రాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించే వక్ఫ్‌మార్చ్‌ను విజయవంతం చేయాలనికాంగ్రెస్ మైనార్టీస్ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ ఖలేద్‌సాఫ్‌ఉల్లాహ్ కోరారు. మంగళవారం స్థానిక రాజీవ్‌భవన్‌లో వక్ఫ్‌బోర్డు అస్తులను కాపాడాలని, కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ప్లేకార్డ్‌ను ప్రదర్శించారు. అంతకుముందువిలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ముస్లీంల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్నితీసుకొచ్చిందని అరోపించారు.దేశంలో మెజార్టీ ప్రజలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తునప్పటికీ పార్లమెంట్‌లో తమకు మెజార్టీఉందని బిల్లును పాస్ చేసుకున్నారని విమర్శించారు. బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చివరి వరకు పోరాటం చేసిందని,మెజార్టీ లేకపోవడంతో బిల్లు పాస్ అయిందన్నారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగాఅందోళన చేస్తున్నామన్నారు. ముస్లీం మైనార్టీల అభిప్రాయాలు తెలుసుకోకుండానే బిల్లు పాస్ చేస్తున్నారని, దీనిపైమెజార్టీ హిందువులు కూడా వ్యతిరేకిస్తున్నారని



గుర్తు చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ నుండి ముస్లీంలు పెద్ద ఎత్తున తరలివచ్చి మార్చ్‌ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మహమ్మద్ సిరాజుద్దీన్, నల్లగొండ జిల్లా చైర్మన్ ఎంఎ సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఎంఎ అరీఫ్, ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షుడు చాంద్‌పాషా,సల్మాన్, జానీ,సమీఉల్లా, మహ్మద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి పట్టాలందిస్తాం

## -సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

మిర్యాలగూడ రెవిన్యూ సబ్ డివిజన్ పరిధిలో వ్యవసాయ భూముల అనుభవ, యాజమాన్యహక్కుల ధ్రువీకరణకొరకు వివిధ కారణాలతో ధరణిపోర్టల్‌లో నమోదు కానీ రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పైలేట్ ప్రాజెక్టులోఎంపిక చేసిన తిరుమలగిరి(సాగర్) మండలంలోని ఉడాఫా,పరేడ్ నెంబర్లు గుర్తించి అన్‌లైన్‌లో నమోదైన అర్హులందరికి లావుని పట్టాలందిస్తామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తెలిపారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అసైన్‌మెంట్ కమిటి సమావేశంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరుజయవీర్‌రెడ్డితో కలిసి అయన మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామాలకు సంబంధించి ప్రభుత్వ భూముల్లో కాస్తు కబ్జా కలిగిసేద్యం చేసుకుంటున్న 4500 మంది రైతులకు సంబంధించిన 4000 ఎకరాల భూములకు సంబంధించి గ్రామాల వారీగా




అనుభవదారులసర్వే చేసి అర్హులను గుర్తించినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన ప్రక్రియను పూర్తిచేసినట్లు , అర్హులైన వారికి త్వరలో అసైన్‌మెంట్‌కమిటి పట్టాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులుయడవెల్లి శేఖర్‌రెడ్డి, అయా మండలాల తహశీల్థార్లు హరిబాబు, అనిల్‌కుమార్, జవహర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ పక్షం 2025 కార్యక్రమాలు

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 08ప్రభాతవార్త*



మండలం లోని, మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం నాడు, 7వ రాష్ట్రీయ పోషణ పక్షం కన్వర్ జెన్సీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో, ఏప్రిల్ 08 నుంచి ఏప్రిల్ 22 వరకు నిర్వహించనున్న, పోషణ్ పక్షం 2025 పోషణ్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా, నిర్వహించాల్సిన కార్యక్రమాలలో మొదటిది 1000 రోజుల పై దృష్టి, లబ్ధిదారుల మాడ్యూల్స్ పై ప్రజాదరణ దృష్టి, సి ఎమ్, ఎస్ ఎస్ ఎఫ్ పి మాడ్యూల్ అమలు ద్వారా పోషకహార లోపం నివారణ, పిల్లల్లో ఉభాకాయాన్ని తగ్గించుట, ఆరోగ్య కరమైన జీవన శైలి, పై తీమ్ లననుసరించి కార్యక్రమాలకు సంబంధించి, క్షేత్ర స్థాయిలో అధికారుల్ని భాగస్వాముల్ని చేయుటకై, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల మాడుగులపల్లి మండల పరిషత్ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్ పి డీ ఓ తిరుమల స్వామి, ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎ పి ఎమ్ చంద్ర శేఖర్, అంగన్వాడీ సూపర్ వైసర్ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార సూచికలను మెరుగుపరుచుకోవాలి

*త్రిపురారం ప్రభాతవార్త*

:క్షేత్రస్థాయి శాఖల సమన్వయ సహకారంతో పోష న్ పక్వాడను విజయవంతం చేసి పోషకాహార సూచికలను మెరుగుపరుచుకోవాలని దామరచర్ల ఐసిడిఎస్. సిడిపిఓ చంద్రకళ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన పోషక పక్వాడ కన్వర్జెన్సీ లో సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 8 నుండి 22 వరకు నిర్వహించే రాష్ట్రీయ పోషక పక్వాడ కన్వర్జెన్సీ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన వెయ్యి రోజుల పై దృష్టి, లబ్ధిదారుల మ్యాడ్యూ ల్స్ ని పెంపొందించడం, సీఎం ఏపీ/ ఎస్ ఎస్ ఎఫ్ పి మ్యా డ్యుల్స్ అమలు ద్వారా పోషకాహార లోపు నివారించుట, పిల్లల్లో ఊబ కాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి తదితరథిమ్స్ పై లబ్ధిదారులు అవగాహన కల్పించడంలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బందికి మండల స్థాయి అధికారుల కమిటీ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్, మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, పంచాయతీరాజ్ ఏఈ గార్లపాటి వెంకట్ రెడ్డి, ఏ పీ ఎం అశోక్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకటమ్మ , గోపిశెట్టి మల్లేశ్వరి, విజయలక్ష్మి త్రి, వైద్యారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# రాజ్యాధికారమే లక్ష్యంగా..బిసీలు ఐక్యంగా ఉద్యమించాలి

## -రాజ్యాధికార సమితి కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



జనాభా ప్రాతిపదికన బిసిలకు రాజ్యాధికారంలో రాజకీయ పదవులు కల్పించాలనే లక్ష్యంతో బిసీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా బిసి రాజ్యాధికార సమితి కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి అన్నారు.మంగళవారం పట్టణ కమిటి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రాజ్యాంగపరంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించిఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు తమ సహకారం ఉంటుందన్నారు. దాసు సురేష్ మాట్లాడుతూ ఐక్య కూటమిగా ఏర్పడి రాబోయే రోజుల్లో కేంద్రంపై వత్తిడి తెచ్చి బిసి రాజ్యాధికారాన్ని 42శాతం పెంచేలా వత్తిడితీసుకరావాలన్నారు. పట్టణ మహిళా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ మహిళా విభాగంకన్వీనర్‌గా భూతరాజు లలితను నియమించి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనబోయిన రాంబాబు, కళమ్మ, శ్రీదేవి, భూతరాజు లక్ష్మి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్షం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

## -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*




మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఈనెల 8 నుండి 22 వరకు నిర్వహించే వార్డుల్లో పోషణ్ పక్షం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్‌సమక్షంలో వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూపోషణ్ అభియాన్ కార్యక్రమాలకు మెప్మా రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఇఇ వెంకన్న, అర్ఓ జ్ఞానేశ్వరి, టిపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు వెంకటరమణ,ఎండి జాఫర్, కిరణ్, వార్డు అఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పద్మావతి, నసీమాబేగం, బ్లాక్ కో-అర్డినేటర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పై దాడులు అరికట్టాలి న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ

హుజూర్ నగర్ టౌన్, , ప్రభాత వార్త :

న్యాయవాది పై కత్తి పోట్లతో దాడికి పాల్పడిన దుండగులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షి ంచాల ని పలువురు న్యాయవాదులు అన్నారు. దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హుజూర్ నగర్ లో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన, ఆందోళన నిర్వహిం చారు. పలువులు న్యాయవాదులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయ వాదులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయ వాదుల ప్రత్యేక రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమ లు చేయా లని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్



చేశారు. హైదరాబాద్ నాంపల్లి కోర్టులో న్యాయవాది గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ ముజ్ తాబ్ అలీ ని కొందరు దుండగులు అడ్డగించి కత్తితో విచక్షణారహితంగా పొడిచి తీవ్రంగా గాయపరచటా న్ని వారు తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి వారిపై చట్ట పర మైన కఠిన చర్యలు తీసు కోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. భవిష్యత్తులో న్యాయ వాదుల జోలికి వస్తే సహించేది లేదని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని వారు హెచ్చరిం చా రు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ తీర్మాన కాపీ ను రెండవ అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ లకు అందజేసి తమ విధుల బహిష్కరణకు సహకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు కాల్వ శ్రీని వాస రావు, జక్కుల నాగేశ్వర రావు, నట్టే సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, చల్లా కృష్ణయ్య, వీజీకే మూర్తి, కమతం నాగార్జున, కొట్టు సురే ష్, పాలేటి శ్రీనివాసరావు, జుట్టుకొండ సంధ్య, తెప్పని శ్రీలక్షి ్మ, చక్రాల వెంకటేశ్వర్లు, మీసాల అంజయ్య ఉదారి యాదగిరి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నిధుల కొరత ఉన్న రైతు సంక్షేమ పథకాలు అమలు

## రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య

నేరేడుచర్ల ఏప్రిల్ 8 ప్రభాతవార్త

రాష్ట్రంలోగత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసి ఖజానా ఖాళీ చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు, ఆయన మంగళవారం నేరేడుచర్ల లోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ నిధుల కొరత ఉన్నప్పటికీ రైతులను రుణమాఫీ, రైతు భరోసా, 500 రూపాయల బోనస్ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు,గత ప్రభుత్వం 8.19 లక్షల కోట్ల అప్పు చేయగా 70 వేల కోట్ల వడ్డీ లు చెల్లించాల్సి వస్తుందని అయినప్పటికీ ప్రభుత్వం ఆర్థిక జవసత్వాలను గాడిన పెడుతుందని పేర్కొన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ కింద కేవలం 16 వేల కోట్ల రూపాయలు మాత్రమే ప్రతి సంవత్సరం 25



వేల చొప్పున మాఫీ చేశాడని అవి రైతులు వడ్డీ చెల్లించడానికి ఉపయోగపడ్డాయని విమర్శించారు, వరి వేస్తే ఉరే అని ప్రకటించిన కేసీఆర్ మాత్రం తన ఫామ్ హౌస్ లో 1000 ఎకరాల్లో వరి పంట సాగు చేశారని విమర్శించారు, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు, దేశంలో ఎక్కడా అమలు చేయని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్షి ్మ, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, తహసిల్దార్ సురగి సైదులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జావేద్, వ్యవసాయ విస్తరణ అధికారులు మోనిక ,స్నేహ, సహకార సంఘం సీఈవో శ్రీనివాస్ , సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు సంకల మద్దిసత్యనారాయణ రెడ్డి , పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొలమగుండ నగేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకారపు వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నరసింహారావు, వీరమాచినేని కృష్ణయ్య, గంట సైదులు, గజ్జల కోటేశ్వరరావు, ఇస్తియాక్, నాకు నాయక్, గొప్పగాని మారయ్య గౌడ్, కట్ట గణేష్ రెడ్డి, రహీం, పెద్దపంగు అజయ్, పెద్దపండు ప్రవీణ్, పెరుగు నాగరాజు, మోదాల వెంకట సైదులు తదితరులు పాల్గొన్నారు,

# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో ప్రధాన రహదారిపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన, రాస్తారోకో నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులు, పేదలు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.50లు పెంచడం అనా ్యయమన్నారు. దీనివల్ల పేద , మధ్యతరగతి ప్రజలు గ్యాస్ కొనలేక ఇంట్లో పొయ్యి వెలిగించలేని పరిస్థితి ఉంద ని ఇప్పటికే



ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, గ్యాస్ ధర పెంచడం వల్ల ప్రజలు తిరిగి కట్టెల పొయ్యి వైపు మొగ్గు చూపే విధంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఛార్జీలు పెరిగి అన్ని వాహనాల ఛార్జీలు, తిరిగి నిత్యావసర వస్తువుల ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని, దేశాన్ని అభివృద్ధి చేయడం అంటే ప్రజలను అభివృద్ధి చేయడం అనే విషయం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ జిల్లా నాయకులు దుగి బ్రహ్మం,శీలం శ్రీను,ఎలక సోమయ్యగౌడ్, పాశం వెంకటనారాయణ,తుమ్మకొమ్మ యోనా,పాశం వీరబాబు,శీలం వెంకన్న,చిన్నం వీరమల్లు,తురక వీరయ్య,పంగ వెంకటి,ముసిని సాంబయ్య,ఇంటి తిరపయ్య,చింతకాయల పర్వతాలు,రేపాకుల వీరస్వామి,వెంకటేష్‌నాయక్ తదితరులు

# రజకసత్రం అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరించాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఉన్న రజకస త్రం అభివృద్ధికి రజక కులస్థులందరు ఆర్థికంగాచేయూతనందించి రజక సత్రం అభివృద్ధికి సహకరించాలని మట్టపల్లి రజకసత్ర కమిటి అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులో గల విశ్రాంత ఉద్యోగుల సంక్షేమభవనంలో నిర్వహించిన రజక సత్ర కమిటి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చేమే నెలలో జరగనున్న మట్టపల్లి ఆదివరాహ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్స వాల కార్యక్రమాలలో భాగంగా రజక సత్రంలో అన ్నదానం నిర్వహించడంతోపాటు సత్రం అభివృద్ధికి సంబంధించి ప్రతి ఒక ్కరు కృషి చేసి అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని కోరారు. కమిటికి సంబంధం లేని కొంత మంది చందాలు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిని నమ్మొద్దని తెలిపారు. సత్రం అభివృద్ధి విషయంలో బిసి కార్పోరేషన్ నుంచి నిధులు ఇప్పించాలని త్వరలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించాలని



తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్రం గౌరవ అధ్యక్షులు సట్టు నాగేశ్వరరావు,నాయకులు రేపాకుల కోటయ్య,దుగ్గి గురువర్మ,పొనుగోటి కోటయ్య,పొనుగోటి రంగా,సునిత,ఇందిరాల క ళ వ మ్మ , జ య ం వ మ్మ , జూ ప ల్లి శ్రీనివాస్,నాగయ్య,శ్రీను,నాగలింగం,అంజయ్య ,ఎల్లయ్య,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు ఏప్రిల్ 8 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, అనేక రకాల పుష్పమాలలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజ లు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, పాల్గొన్నారు.

## పరోపకారము చేసే వారికి దైవ అనుగ్రహం లభిస్తుంది




మేళ్లచెరువు ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం చలివేంద్రంను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ 10 మంది కి మేలు చేసేవారికి, సేవలందించే వారికి, పరోపకారం చేసే వారికి దైవ అనుగ్రహం తప్పనిసరిగా లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి మంచినీరు అందించాలన్నారు. వృద్ధులకు మజ్జిగ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపివో మహ్మాద్ అబ్దుల్ ఫరీద్ పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన

హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్08,ప్రభాతవార్త:



వేపలసింగారం గ్రామం మిట్టగూడెం కాలనీలో సిసిరోడ్డు నిర్మాణం పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి మంగళవారం ప్రారంబిం చారు. గ్రామాలలో అవసరమైన చోట నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని... కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తుందన్నారు.రూ35 లక్షలు కన్స్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్ నిధులతో పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ ఊరే రాధాకృష్ణమూర్తి,జీపీసెక్రెటరీ ప్రవీణ్‌కుమార్,సారెడ్డి సీతారామిరెడ్డి, బూసిపల్లి మల్లారెడ్డి,పాలబిందెల రవి ,షేక్ ముబిన్ , కామళ్ల ఆనంద,భారతం సైది,కోటి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇతర గ్రూప్‌లు, పై తరగతులు చదివిన విద్యార్థులకు బుధవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రామారావు తెలిపారు. హైద్రాబాద్‌కు చెందిన కెఎల్ గ్రూప్ నిర్వహించే ఈ జాబ్ మేళా ఉదయం 9.30ని.లకు ప్రారంభమవుతుందని అర్హులైన వివిధ కోర్సులు చదివిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు.

## జి.పి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మఠంపల్లి. ఏప్రిల్ 08 ప్రభాతవార్త.

మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న జిపి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు సంఘం మండల కన్వీనర్ సయ్యద్ రన్మియా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నేటికీ వారి సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. పనికి తగ్గ వేతనం చెల్లించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ అధికారికి అందజేశారు, ఈ కార్యక్రమంలో భూక్య సైదా ఇంటి రవి, మైసయ్య గురువారెడ్డి దేవదానం రాములమ్మ సంతోషం కోటా నాయక్ బాలశౌరి రహీం వినోద్ మట్టయ్య నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు

## ఉపాధి పనులను పరిశీలించిన జూకంటి పౌల్

రాజాపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్తా

రాజపేట మండలంలో బొందుగుల గ్రామంలో ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి నీడగాని, అన్నం తినడానికి మంచినీళ్ల సౌకర్యం గాని, ప్రమాదం జరిగితే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కూడా లేదని అన్నారు.ఎండ తీవ్రతరంగా ఉన్నది వడదెబ్బ జరిగే పరిస్థితి ఉంటది కావున ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఆశా వర్కర్ల ద్వారా మెడికల్ కిట్టును అందే విధంగా చూడాలని,అదేవిధంగా పనులు కొలతలు లేకుండా డబ్బులు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని రోజుకూలి పెరిగిన ధరలకు అనుగుణంగా 800 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.పని ప్రదేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ గాని టెక్నికల్ అసిస్టెంట్ గాని ఎంపీడీవో గాని సందర్శించి కూలల ఆపద సౌకర్యాలను మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నది కావున పని ప్రదేశంలో గ్రామ పంచాయతీ నుండి మంచినీళ్ల ఏర్పాటు చేయాలని ఇంతకుముందు పిడికి కూడా ఈ విధంగా మెమోరాండం ద్వారా ఇవ్వడం జరిగింది కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదు.పని చేస్తున్న వారికి ఐదు కిలోమీటర్ల దూరం ఉంది పెద్ద కాలువ పని చేసే వారికి కూడా ఐదు కిలోమీటర్ల దూరం ఉంది మెయింటెనెన్స్ కిరాయిలు ఇవ్వాలని,రోజువారీగా కూలీలను ఫీల్డ్



అసిస్టెంట్ గాని టెక్నికల్ అసిస్టెంట్ గాని ఎంపీడీవో గాని సందర్శించి ఆపద సాధువులు చూడాలని గతంలోనే సింగారం గ్రామంలో వడదెబ్బకు బొల్లారం నరసింహా గారు చనిపోవడం జరిగింది.ఆమెకు వెంటనే ఎ ఎక్స్రే షియాచెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.అందుబాటులో అధికారులు ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కట్ట లక్ష్మి ్మ మానస చింతకాయల రవి నీలం మధు ఐదు మల్లయ్య కూలీలలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని, అంబేడ్కర్‌ను కాపాడుకుందాం

రాజాపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ర్తాజపేట మండలలో కొండేటి చెరువు, ముల్లగూడెం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరంగా మారిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జై బాపు, జై భీమ్,



జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. రాజాపేట మండల కో ఆర్డినేటర ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారుతాయన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

రాజాపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

గ్రామ బూత్ స్థాయిలలో కార్యకర్తలు కేంద్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి రోజు సమస్యల పైన పోరాడాలని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం రాజపేట మండలంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి సమావేశం లో పాల్గొని పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా పార్టీ ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని పోరాడి ప్రస్తుతం దేశంలో అధికారంలో ఉందంటే కేవలం అది కార్యకర్తల కృషి వల్లే అని తెలిపారు, రాబోయే రోజుల్లో



తెలంగాణలో కూడ అధికారంలోకి రావడం కాయం అని, ఇప్పటినుండి కార్యకర్తలు కేంద్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి రోజు సమస్యల పైన పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ జిల్లా కో కన్వీనర్ కాయితీ బాల్ రెడ్డి, మండలం కన్వీనర్ మెండు భగవాన్ రెడ్డి, కో కన్వీనర్ ముత్యం రాజు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ పుట్ట వీరయ్య, దాచేపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శీలం పాపిరెడ్డి, బూర్గు శేకర్ రెడ్డి,ఎర్రగొకుల వినోద్,, గుజ్జ రామచంద్రం,కటికం నగేష్, కొత్తపల్లి ప్రసాద్,కాకల్ల నవీన్, మహిళ నేత బూర్గు రాణి,కొల్లూరి రమేష్, యువమోర్చ అధ్యక్షులు శివ కుమార్,భూక్య గణేష్ నాయక్,పిట్టల పోచయ్య,బొంగోని నర్సయ్య, భీమాగాణి శివ గౌడ్, బూరెళ్ల శ్రీనివాసు, రవికుమార్ గౌడ్, ఉప్పరి మల్లేష్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ ను సత్కరించారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

మోటకొండూర్ ఏప్రిల్ 8 ప్రభాత వార్త

నాంచారిపేట గ్రామానికి చెందిన గంగదారి హరీష్ బైక్ ప్రమాదంలో గాయాలై బాదపడుతున్న మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొల్లూరి నర్సమ్మ, కొల్లూరి నరసింహులు కుటుంబాలను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి మంగళవారం పరామర్శించారు. గంగదారి హరీష్ కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహయం అందిస్తూ మృతుల కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్,ఆత్మకూరు పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫైళ్ల విఠల్ రెడ్డి గారు నాంచారిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫైళ్ల రమేష్ రెడ్డి,జంగారెడ్డి ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పెరబోయిన కార్తీక్, ఉపాధ్యక్షులు పెరబోయిన చంద్రయ్య ,కార్యదర్శి బోల్ల వెంకటేష్ ,ఎన్ ఎస్ యు ఐ మండల కార్యదర్శి కొల్లూరి హరిబాబు, మాజీ సర్పంచ్ మరబోయిన బాలసిద్ధులు ,మాజీ వార్డు సభ్యులు బరిగేల నరసింహులు,మారబోయిన శ్రీ ను,కొల్లూరి ఆంజనేయులు, గాజుల శ్రీనివాస్ ,పెరబోయిన శ్రీకాంత్, మహేష్, మారబోయిన భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ర్తాజాపేట లో దొంతి పెద్ద వెంకులు మృతి చెందగా ఆ కుటుంబనికి మంగళవారం ..జై శ్రీరాం ఫౌండేషన్.. 5000.... ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో చెలమనపల్లి లక్ష్మ్మన్ ,కాసోజు సంపత్,ధచాపల్లి శ్రీనివాస్, బిర్రు సురేష్, పిస్కే వెంకటేష్, కొన్నే విజయ్, సంగం వేణుగోపాల్, ఎక్కలదేవి శ్రీహరి, సంగం ఆంజనేయులు, పూస రాజు, నగపూరి పుల్లెయ్య,మేకల రమేష్, మెండు భగవాన్, పొన్న సంపత్, బురుగు శేఖర్ రెడ్డి దేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం..



ఆలేరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త

డ్తాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకుందామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ లు అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో భా గంగా మంగళవారం 6వ వార్డు బహదూర్ పేట లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రజలందరికీ పైన ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు, వట్టిపల్లి సిద్ధిమల్లయ్య, సిద్దిరాజు, కూళ్ల బిక్షపతి, సత్తయ్య, సిద్దులు, వట్టిపల్లి వెంకటేష్, లక్ష్మణ్, కూళ్ల జహంగీర్, కమ్మంపల్లి శ్రీరాములు,పల్లె శ్రీను ,బర్మ మల్లయ్య, కాసుల భాస్కర్, తూర్పాటి అబ్బయ్య, మోతె సారయ్య, ఉపాధ్యక్షులు కమ్మపల్లి శివకుమార్, యూత్ అధ్యక్షులు పర్శ నరేష్, గజరాజు ప్రకాష్, పుప్పాల రాజేష్, వట్టిపల్లి వినయ్, ఎన్ ఎస్ యూ ఐ పట్టణ అధ్యక్షుడు ఊత పవన్ పాల్గొన్నారు.



## రాజ్యాంగం విలువలను భావితరాలకు తెలియజేయాలి

మోటకొండూర్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త

భారత రాజ్యాంగం విలువలను భావితరాలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని నాంచారి పేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జై బాపు ,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై జరుగుతున్న వివక్షతను ఖండిస్తూ భారత రాజ్యాంగ విలువలను భావితరాలకు తెలియజేయాలని రాజ్యాంగ విశిష్టతను కాపాడాలని ఏ ఐ సీ సీ పిలుపు మేరకు మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు గ్రామంలో ర్యాలీని నిర్వహించారు కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, ఆత్మకూరు పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధ రాజు నాయకులు భూమండ్ల శ్రీనివాస్,సత్య నారాయణ శర్మ, ఫైళ్ల విఠల్ రెడ్డి,ఫైళ్ల సుధాకర్ రెడ్డి, రేగు శ్రీనివాస్,బుగ్గ కొమురయ్య ఫైళ్ల రమేష్ రెడ్డి, కల్లూరి సత్యనారాయణ,బచ్చే వెంకటయ్య,గంగదరి రమేష్,ఫైళ్ల జంగారెడ్డి,గంధమల్ల గిరి, గంగదరి రాజయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు గంధమల్ల అనిల్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని స్పెషల్ డ్రైవ్

రాజపేట, ఏప్రిల్ 8 ప్రభాతవా ర్త

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో మంగళవారం ఎంఈఓ చందా రమేష్ బొందుగుల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జే. ప్రభాకర్ బృందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కరువు పని జరుగుతున్న ప్రాంతంలో పరిశీలించి ప్రైవేటు పాఠశాలకు వెళ్తున్న పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను వివరించారు. నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యాబోధన చక్కగా జరుగుతుందని ప్రభుత్వ

# పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని నిరసన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏక లక్ష్మి ్మ, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం పార్టీ టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, నాయకులు చిన్నపంగా నరసయ్య, మేకన బోయిన సైదమ్మ,బొమ్మిడి లక్ష్మీ ్మనారాయణ, ఉయ్యాల నగేష్, బోళ్లవెంకట్ రెడ్డి, వట్టె ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు. పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని నిరసన ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో



సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ మోపటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏక లక్ష్మి ్మ, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం పార్టీ టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, నాయకులు చిన్నపంగా నరసయ్య, మేకన బోయిన సైదమ్మ,బొమ్మిడి లక్ష్మీ ్మనారాయణ, ఉయ్యాల నగేష్, బోళ్లవెంకట్ రెడ్డి, వట్టె ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట పట్టణంలోని రాయిని గూడెం(11వ వార్డు) లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐకెపి లను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు కొరత లేకుండా చూడాలి అని సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు. ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం తక్కువగా ఉండేవిధంగా తూర్పారబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. గ్రేడ్ఏ ధాన్యానికి రూ. 2320, సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి



కోతల వివరాల ఆధారంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, అగ్రికల్చర్ అధికారులు, 11 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్గురి వెంకటేశం గౌడ్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి, నంద్యాల ప్రతాప్ రెడ్డి, తంగేళ్ళ రవికాంత్ రెడ్డి, కొప్పుల రాంరెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, ఎల్గురి వీరయ్య గౌడ్, యాలగబోయిన మధు యాదవ్, జంగిలి సైదులు, ఏండ్ల ఉపేందర్,మేకలబోయిన శేఖర్,మందాడి రాంరెడ్డి, నారాయణ వీరారెడ్డి, గోపిరెడ్డి దామోదర్ రెడ్డి, గోపిరెడ్డి ఉపేందర్ రెడ్డి, మాలి నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

.నూతనకల్.. ఏప్రిల్ 08 ప్రభాత వార్త.

.రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జిల్లా పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశానుసారం మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిచిన భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణయే కాంగ్రెస్ పార్టీ లక్ష ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న,గుగులోతు కృష్ణ నాయక్, మండల ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,గ్రామ శాఖ అధ్యక్షులు బంటు క్రాంతి,బీఈడీ మధు,రాజ బహుదూర్ రెడ్డి,అనంతల శ్రీను, ఇరుగు కిరణ్ కుమార్,గుణగంటి వెంకన్న,కుశలవ,సోమయ్య, ముం ళి,శ్రీకాంత్,ప్రశాంత్ రెడ్డి, సంజీవరెడ్డి సాయి,మడ్డి లింగయ్య, మల్లారెడ్డి మన్యం దశరథ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను ప్రజా పాలన కేంద్రంలో అందజేయాలి

నూతనకల్.. ఏప్రిల్ 08 ప్రభాతవార్త.



.రాజీవ్ యువ వికాసం పథకం కొరకు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరూ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రంలో దరఖాస్తు ఫారాలను (కాపీలను) తప్పకుండా అందజేయాలని మండల అభివృద్ధి అధికారి సునీత మంగళవారం లబ్ధిదారులను కోరారు. దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 14042026 చివరి తేదీ అని తెలియజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొత్తంగా 999 మంది లబ్ధిదారులు అంతర్జాలంలో నమోదు చేసుకోగా, దరఖాస్తు ఫారాలను 222 మంది లబ్ధిదారులు మాత్రమే అందజేసినట్లు వారు తెలియజేశారు.

## పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి

తుంగతుర్తి. ఏప్రిల్ 8. ప్రభాతవార్త



పెంచిన పెట్రోల్. డీజిల్.గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశం లోని పేద,మధ్యతరగతి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోపుతున్న ఆర్థిక భారం మరింత పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ ధరను రూ.50 పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలకు భారీ రాయితీలను అందిస్తూ,సంపన్నులకు మద్దతుగా వ్యవహరిస్తున్న బీజేపీ ప్రభ ుత్వం,సామాన్య ప్రజలపై మాత్రం నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. జీఎస్టీ పేరుతో పన్నుల భారం,పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న వేళ,గ్యాస్ ధరను పెంచడం అమానుషమని విమర్శించారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్ ధర రూ.399 మాత్రమే ఉండేది. ప్రస్తుతం అది రూ.920కి చేరుకుంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరను తగ్గించకుండా,మరోసారి భారం మోపిందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలు పేదలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. ప్రజలంతా గళం కలిపి ఈ పెంపును ఖండించాలని,నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు.

## రేషన్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

### తాసిల్దార్ అమీన్ సింగ్

మద్దిరాల/ ఏప్రిల్ 8: ప్రభాత వార్త:

డీలర్లు సన్నబియ్యంను అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని తాసిల్దార్ అమీన్ సింగ్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో రేషన్ షాపులను పరిశీలించారు రేషన్ షాపులను పరిశీలించి ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎంత సన్నబియ్యం ఇచ్చారని అడిగి తెలుసుకుని ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందేలా చూడాలని పేషెంట్ డీలర్లకు తెలిపారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ లింగా చారి తదితరులు ఉన్నారు



# నిర్మాణ పనుల్లో ప్రమాదం కార్మికురాలు మృతి

చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటంలో ఓ ఇంటి నిర్మాణంలో జరిగిన ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికురాలు మల్లెవేని సుగుణమ్మ(50) తీవ్ర గాయాలకు గురై మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి కుమారుడు మల్లెవేని మల్లేశం పోలీసులకు చేసిన ఫిర్యాదులో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లింగోటంలో నిర్మిస్తున్న ఓ ఇంటి నిర్మాణ పనులకు వెళ్లిన ఆమె పనులు చేపడుతుండగా ప్రమాదవశాత్తు పరంజా కూలి కిందపడిపోయింది. వెంటనే గోడ సైతం కూలి అమెపై పడటంతో తీవ్ర గాయాలకు గురైంది. చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా డ్యూటీ డాక్టర్ పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. ఫోర్‌మెన్, ఇంటి యజమానులు నిర్లక్ష్యంతోనే తన తల్లి మృతి చెందిదని తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యను అదిగమించాలి : జెసి వీరారెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త




వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో చౌటుప్పల్, నారాయణపురం మండలాలు, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధికారులతో తాగునీటి సమస్యపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి సమస్యను అదిగమించేందుకు తీసుకోవాల్సిన అంశాలు, తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తాగునీటి విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో ఉచిత వైద్య శిబిరం



చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రం 5లో మంగళవారం చిన్నారులకు డా॥అనితా ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్‌కె పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. డా॥పద్మ కంటి పరీక్షలను చేశారు. అంగన్‌వాడి కేంద్రంలోని 6 ఏళ్లలోపు చిన్నారులు 94 మందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శోభారాణి, అంగన్‌వాడి టీచర్ ఫర్హీన్ సుల్తానా తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఎస్.కె.రంజాన్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆ కుటుంబానికి తమవంతు సహాయంగా సిపిఎం గ్రామశాఖ సహకారంతో సమకూర్చిన రూ.10 వేల సరుకులను మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి పిట్ట రాములు, సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు, వర్కాల చంద్రశేఖర్, గాజుల అంజయ్య, కొంగర మారయ్య, కేసిరెడ్డి యాదవరెడ్డి, పిట్ట గాలయ్య, రావిరాల మల్లేశం, బోయిని మల్లేశం, కేసిరెడ్డి జయమ్మ, సుక్క స్వామి, జోక్ మహేష్, నడికుడి నర్సింహా, దొంతగాని అమరేందర్, చెరుకు వెంకటేశం, ఐతరాజు లింగస్వామి తదితరులున్నారు.

# టియుజెఎసి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంగిశెట్టి జనార్ధన్

చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



టియుజెఎసి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా చౌటుప్పల్‌కు చెందిన సంగిశెట్టి జనార్ధన్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ ప్రపుల రాంరెడ్డిల ఆ దేశాల మేరకు ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి కిష్టఫర్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమ కారులను ప్రభుత్వాలు గుర్తించి ఆదుకోవాలన్నారు. ఇందుకోసం తమవంతు ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. తనను నియమించిన రాష్ట్ర కమిటీ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# అంతర్ రాష్ట్ర ముఠా సభ్యుల ముఠా అరెస్టు

చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలో ఓ కిరాణా షాపులో షటర్ ధ్వంసం చేసి నిల్వ చేసిన 7 కాటన్ సిగరేట్ కాటన్లను అపహరించిన దొంగల ముఠాను పోలీసులు మంగళవారం ఛేదించారు. పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 6న చోరీ చేసు నమోదు చేసుకున్న పోలీసులు బృందాలుగా తనిఖీలు చేపడుతున్న తరుణంలో మంగళవారం మైమస్మ ఆలయంల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఎపి16బిడ్ల్యూ 9732 ఐ20 రానే ఒకేసారి ఆగి ఆందులో నుంచి కొంత మంది వ్యక్తులు పారిపోవుటకు ప్రయత్నించారు. వారిని పట్టుబడి చేసి విచారించగా రాజస్థాన్‌కు చెందిన లక్ష్మణ్‌రావు(45), రాకేష్ కుమావత్, దినేష్ అలియాస్ దినరామ్, అశోక్ జాట్, భారత్‌కుమార్‌లు పలు ప్రాంతాల్లో సిగరేట్ల చోరీలు చేశారని, అందులో భాగంగానే బాలాజీ కిరాణంలో చోరీ చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన వారంతా అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులని ఆయన తెలిపారు.




# పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో

వేములపల్లి, ఏప్రిల్ 8ప్రభాత వార్త:



ప్రాజెక్టు పరిధిలో గల వేములపల్లి మండలం లో కన్వర్జెన్సీ మీటింగ్ మండలాధికారులకు ఎంపీడీవో కార్యాలయంలో మీటింగు ఏర్పాటు చేయడమైనది ఆ మీటింగ్లో అంగన్వాడి సెంటర్లో 8 నుంచి 22వ తారీకు వరకు జరిగే పోషణ పక్షం కార్యక్రమాల గురించి మండల అధికారులకు తెలియపరచమైనది ఈ కార్యక్రమంలో 4 టీముల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీడీవో శారదా దేవి , డిటిఎమ్ఆర్ఓ కోటేశ్వరి , డాక్టర్ సుచరిత , ఏపిఎం నిజాముద్దీన్ , ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ , ఎంపీ ఓ లలిత , తిశివీ మహమ్మద్ మెరాజ్ హాజరైనారు.

# ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షునిగా పోలోజు శ్రీనివాసచారి

చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త




చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాల ఆర్టిస్ట్ అసోసియేషన్ సమావేశం మంగళవారం మల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ దేవాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీరామ్, జిల్లా అధ్యక్షులు కొమ్ము ప్రకాష్‌లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్టిస్ట్‌ల సమస్యల పరిష్కారం కోసం సంఘటితం కావాలన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్, నారాయణపురం మండలాల ఉమ్మడి కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చౌటుప్పల్‌కు చెందిన పోలోజు శ్రీనివాస్‌చారి(శ్రీరామ్ ఆర్ట్స్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా పోతులూరాచారి, ప్రధాన కార్యదర్శిగా కొమిరె వెంకటేశం, కోశాధికారిగా గుర్రం సంతోష్‌కుమార్, సహాయ కార్యదర్శిగా కుక్కల వెంకటేశం, ప్రచార కార్యదర్శిగా మందుగుల శ్రీనివాస్‌లతో పాటు సభ్యులుగా మంచాల శ్రీనివాస్, జోర్క చక్రపాణి, దోర్నాల ప్రకాష్, జిల్లా రాము, భగవంతరెడ్డి, కిషోర్, వంశీరామ్, నాగరాజులు ఎన్నికయ్యారు.

# మైనార్టీ గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో 2025-26 విద్యా సం.రానికి గాను 5వ తరగతిలో, ఇంటర్ మొదటి సం.రంలో హెచ్‌ఈసి, సిఈసి గ్రూపుల్లో ప్రవేశం కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.బాలక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థుల నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ఆయా తరగతి, గ్రూపుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాల కోసం కళాశాల పనివేళల్లో 7995057989కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

# త్వరలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లు అందజేస్తాం

### స్థానిక శాసనసభ్యులు కుంభం

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణం సింగన్నగూడెంలోని డబుల్ బెడ్రూం ఇండ్లను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఆడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 444 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండగా ఇండ్లన్ని అసంపూర్థిగా ఉన్నాయని, డోర్లు, కిటీకీలు అద్దాలు పగిలి ఉన్న విషయాన్ని గమనించామని మంత్రితో మట్లాడి 2.55కోట్ల రూపాయలు మంజూరు చేయించామని, నీటి సమస్య, డ్రైనేజీ, కరెంట్ పనులు త్వరలో పూర్థి చేసి లబ్దిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకొని తమ ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం అంబేద్కర్ భవనాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో



జెడ్పి సీఈవో శోభారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, గ్రంథాలయ చైర్మన్ ఆవేశ్ చిస్తి, అదన కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, తంగళ్ళపల్లి రవికుమార్, అధికారులు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

*బీబీనగర్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా ఆలయ ౘైర్మన్ టంటం లక్ష్మయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి కళాకారులచే డ్యాన్స్ ప్రోగ్రాం, ఆర్కెస్ట్రా నిర్వహించారు. బ్రహోత్సవాల సందర్భంగా బిపిఎల్ 2 క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన మొదటి రెండవ జట్టు క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. మంగళవారం తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. భక్తులు మంగళహారతులతో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ౘైర్మన్ టంటం లక్ష్మయ్య మాట్లాడుతూ శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా ఘనంగా జరుపుకున్నం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసుకొని రథోత్సవం తో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహోత్సవాలకు సహకరించిన గ్రామ పెద్దలకు, మాజీ ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం



జిల్లా అధ్యక్షులు మాల్లాగారి శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు పంజాల పెంటయ్య గౌడ్, బెండె ప్రవీణ్, పంజాల సురేష్ గౌడ్, టంటం రఘు, వేణు, కమిటీ సభ్యులు సుంకరి లింగ రెడ్డి, శివయ్య, సామల ప్రభాకర్, దయానంద్ చారి, కాసులు వెంకటేష్, నర్సింహ, పొట్ట వెంకటేశ్వర్లు, అచ్చయ్య నాయకులు పొట్ట నవీన్ కుమార్, దేవరుప్పల శ్రీధర్, వేణు, కాసులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

*మద్దిరాల/ ఏప్రిల్ 8 :ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సత్తూరి సోమయ్య ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి కాగా అతనికి ముఖ్యమంత్రి నీది నుండి మంజూరైన 42 వేల రూపాయల చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అతనికి చెక్ అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బరపటి ఉపేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య సోమేశ్వరరావు వెంకటయ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్08,ప్రభాతవార్త:*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు దాన్యాన్ని విక్రయించి మద్దతుధర పొందాలని అమరవరం పిఏసిఎస్ ఛైర్మన్ అన్నెం శౌరిరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని పిఏసిఎస్ ఆద్వర్యంలో అమరవరంలో యాసంగిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీజెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీసర్పంచ్ ఉస్తేల గురవారెడ్డిల తో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తేమశాతం 17 కు తక్కువగా ఉండే విధంగా ఆరబెట్టి తాలు లేకుండా కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగసాని శంబిరెడ్డి, పోలేబోయిన సైదులు,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించాలి

### రాష్ట్రగౌరవ అధ్యక్షుడు హనుమంతరావు

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



:పట్టణ కేంద్రంలోని ఎస్ వి హోటల్లో మంగళవారం జిల్లా సుశృత గ్రామీణ వైద్యుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హనుమంతరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి పై టీ ఎం సి వాళ్ళు చేస్తున్న దాడులను ఖండించారు. 428 జీవో ద్వారా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొంది గుర్తింపు కార్డు ఇచ్చేలోపే చనిపోవడంతో మాకు సర్టిఫికెట్స్ ఇవ్వలేదని, తెలంగాణలో ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆర్ఎంపీలకు సర్టిఫికెట్ ఇస్తామని ప్రకటించారని, అయినప్పటికీ తెలంగాణ మెడికల్ కౌన్సిలర్ వారు గ్రామీణ ప్రాంతాలలో నిరంతరం సేవలు చేసే ప్రజలకు అందుబాటులో ఉండే గ్రామీణ వైద్య సోదరులపై దాడులు చేయటం మానుకోవాలని హెచ్చరించారు. అవసరం ఉన్న చోట్ల ఆర్.ఎం.పి ఎంపీ సేవలను ప్రభుత్వం గుర్తించుకొని వారి సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబటి చెన్న కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్, జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ శంకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేశం గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు, జిల్లా గౌరవ సలహాదారులు విశ్వనాథం గౌడ్, నల్గొండ జిల్లా వ్యవస్థాపకులు డిఎస్ఎన్ చారి, వివిధ మండలాల అధ్యక్ష, సెక్రటరీలు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## నేడు వయోవృద్ధుల సంక్షేమ సంఘం భవనం ప్రారంభం

*బీబీనగర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం భవనం ను నేడు ప్రారంభించనున్నట్లు సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కీసర లింగారెడ్డి లు తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, వయోవృద్ధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి నరసింహ రావు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



*భువనగిరి రూరల్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వీరవల్లి గ్రామానికి చెందిన కుండే యాదగిరి(70) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో మంగళవారం చందుపట్ల పిఏసి ఎస్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సంగం డివిడెంట్ ఫండ్ నుండి 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మందడి లక్ష్మీ ౖ నర్సింహ్మా రెడ్డి, సంఘ సభ్యులు తోటకూరి శంకరయ్య, చింతల వెంకటి రెడ్డి, నల్ల లక్ష్మీ ౖ,సిబ్బంది, సీఈఓ నల్లమాసు రాములు, రైతులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి



*మోతె .. ఏప్రిల్ 9 ప్రభాత వార్త.*

..ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మోతె మండలంలోని పలు గ్రామాలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు రూ.16,40,000/ విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మే లక్ష ్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు , మండల నాయకులు లబ్ధిదారులు , తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదలకు వరం

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



పేద,దళిత అనే తేడా లేకుండా అందరూ సన్న బియ్యం తినాలనె ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్నీ తీసుకొచ్చిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణం లోని తారక రామ్ నగర్ దళిత వాడలో పుష్పలత నివాసంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం భోజనం కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి లు హాజరై భోజనాలు చేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ పేద వారు సంతోషంగా కడుపు నిండా సన్న బియ్యం భోజనం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద , ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పేద కుటుంబం అయిన పుష్పలత ఇంట్లో భోజనం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 17 వేల మంది రేషన్ కార్డు లబ్ధి దారులకు ఈ సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం వచ్చాక ప్రతి పేద కుటుంబం సంతృప్తిగా కడుపు నిండా తింటున్నామని పుష్పాలత సంతోషం వ్యక్తం చేశారన్నారు.రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని అభివృద్ధి సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్థి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు నరేష్, చిక్కుల వెంకటేశం, తంగళ్ళపల్లి రవికుమార్, మజహార్ ఇలియాస్, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి వనజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాయిపల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*



రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జెట్ట.ధనుంజయ్య ఆధ్వర్యంలో పాదయాత్ర మంగళవారం నిర్వహించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ, కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, మాజీ సర్పంచ్ జెట్ట. శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరకాల అంజయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని అంజయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఇంద్రాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగులకు పాల్పడిన ప్రోత్సహించిన కఠిన చర్యలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ఎవరైన క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్, పేయింగ్ గేమ్స్, ఆన్లైన్ జూదం రమ్మి లాంటి ఆటల్లో ఇతరత్ర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ హెచ్చరించారు. జిల్లా పరిధిలో యువత క్రీడల్లో ఆన్లైన్ బెట్టింగ్‌లు పెట్టడం, తీవ్రంగా నష్టపోవడం లాంటి అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా ఎస్పి ఓ ప్రకటన చేస్తూ ఇటీవల కాలంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో, ఇతర బెట్టింగ్ ల మోజులో పడి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల ప్కాలె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షిత్కులె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్కలెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తి గా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని అన్నారు. ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని ఎస్పి సూచించారు. బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోంది. ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని ,డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పి వెల్లడించారు.

# సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం

*మాడుగులపల్లి, ఏప్రిల్ 08ప్రభాతవార్త*



సన్న బియ్యం పథకం పేదలకు మేలు జరిగే పథకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మండలం, ఇందుగుల గ్రామంలో సన్న బియ్యం పథకం లబ్ధిదారు రేఖ జానకమ్మ ఇంట్లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి అధికారి హరీష్ కుమార్ లతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని, గతంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత కింద దేశవ్యాప్తంగా బియ్యం పంపిణీ చేసేదని ,అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉచిత బియ్యం పంపిణీ జరిగిందని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యాన్ని పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నదని, ఇది నూటికి నూరు శాతం పేదలకు మేలు జరిగే కార్యక్రమమని అన్నారు. సన్న బియ్యం పంపిణీ పట్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారన్నారు. సన్న బియ్యాన్ని సక్రమంగా సరఫరా చేసేందుకు జిల్లాలోని సుమారు 1000 రేషన్ షాపులకు నూటికి నూరు శాతం బియ్యాన్ని తరలించడం జరిగిందని, 9 ఎం ఎల్ ఎస్ పాయింట్ల వద్ద వేయింగ్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశామని, ఎక్కడ ఎలాంటి తప్పులు దొర్లకుండా, లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్నిచోట్ల సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతున్నదని, సన్న బియ్యం పంపిణీ తో పాటు, లబ్ధిదారులతో కలిసి జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ భోజనం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ప్రతి పేద కుటుంబానికి చేరుకోవాలన్నదే తమ లక్ష్యం అని అన్నారు. . ఆసుపత్రిలో తాగునీటి సమస్య ఉందని తెలుపగా తక్షణమే మోటారు, బోరు మంజూరు చేశారు. కాగా మంగళవారం ఓపి సుమారు 50 మంది వరకు వచ్చినట్లు .హాజరు రిజిస్టర్ ను, ఏ ఎన్ సి రిజిస్టర్ లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్టెరిలైజేషన్ కిట్ ను,డెలివరీ కిట్ ను, బేబీ వార్మర్ ను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు.

# వైభవంగా ఏకాదశి అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి ఆలయంలో, శ్రీకోదండ రామా లయంలో, శ్రీవే ణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం కామదా ఏకాదశి సందర్భంగా అర్చనలు, అభిషేకములు, పారాయణములు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ద నశర్మ, శివధనుంజయశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,జోష్యుల శ్రీరామ చంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



పట్టణ పరిశుభ్రతే పారిశుద్ధ్య కార్మికుల లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)అన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం ఎమ్మెల్యే సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్,డిఎస్‌పి రాజశేఖర్‌రాజులతో కలిసి కాస్మొటిక్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న జీతాలు, ఇతర బిల్లులు అన్ని విడుదల చేయిస్తానన్నారు.మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచన మేరకు 14 ఏండ్ల తర్వాత కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అరోగ్యం కాపాడడం కోసం ఎమ్మెల్యే చిత్తశుద్ధి అభినందనీయమని,60ఏండ్లు దాటిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే సూచించినట్లుపేర్కొన్నారు.

# శాశ్వత యోగిక్ అగ్రికల్చల్ పై శిక్షణ



**నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ఈనెల 3 నుండి 6 వరకు రాజస్థాన్ రాష్ట్రం లో గల మౌంట్ అబు నందు బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నుండి 50 మంది రైతులకు " శాశ్వత యోగిక్ అగ్రికల్చర్ " అనే అంశముపై శిక్షణ ఇవ్వడం జరిగినది. దీనికి గాను ప్రతి జిల్లా నుండి ఒకరు లేదా ఇద్దరు చొప్పున రైతులను ఎంపిక చేసి, ఈ శిక్షణకు పంపించడం జరిగినది. శిక్షణ కొరకు రైతులు 50 మంది, వారితో పాటు వ్యవసాయ శాఖ నుండి ఇద్దరు అధికారులు, వి. వినోద్ కుమార్, ఏ. డి. ఏ., శ్యామ్ సుందర్ ఏ. డి. ఏ అదేవిధముగా బ్రహ్మ కుమారీస్ సంస్థ నుండి ఇద్దరు గైడ్లు మొత్తం 54 మంది ఈనెల 1 బయలు దేరి వెళ్లి శిక్షణ అనంతరం మంగళవారం రాష్ట్రానికి చేరుకున్నారు. ఈ నాలుగు రోజుల కార్యక్రమంలో వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు పురుగు మందుల వల్ల కలిగే దుష్పరి ణామాలు, ప్రకృతి కాలుష్యం అవుతున్న విధానం, తద్వారా జరిగే ప్రకృతి వైపరీత్యాలు, ఆహారం విషాహారంగా మారడం, మానవ జాతికి విషాహారం ద్వారా కలిగే పరిణామాలు వివరించారు. ఈ పరిణామల నుండి విముక్తి జరిగాలంటే ముందుగా ప్రకృతి ని అర్థం చేసుకోవడం, ఆ ప్రకృతిని విష వలయం నుండి బయట పడవేసేందుకు సంక ల్పాన్ని తీసుకొని, భూమిని అర్థం చేసుకొని, సాగు భూమి సంస్కరణ చేసి, ఎవరి విత్తనాన్ని వారు తయారు చేసుకొని, భూమిలో మరియు సూక్ష్మ వాతావరణంలో పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవుల పెరుగుదలకు తోడ్పడే చర్యలు చేపట్టి, పచ్చి రొట్ట ఎరువుల వినియోగం పెంచడం లాంటి పద్ధతులు పాటించాలి అని తెలియజేసారు. అదే విధముగా పురుగులు, తెగుళ్ల నివారణకు, దశపత్ర కషాయం, గో కృప యోగామృతం, గోవు ఆధారిత వ్యవసాయం చేయడం, పంట మార్పిడి విధానాలు పాటించడం, ఒకే భూ విస్తీర్ణం లో మల్టి లేయర్ విధానం ద్వారా ఎక్కువ పంటలు పండించే విధానం ద్వారా అధిక దిగుబడులు సాధించుకునే విధానాలను నేర్పించినారు. వీటితో పాటు, రైతులలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విషయాలు నిశ్చింత జీవితం గురించి, రైతులు కృషి నుండి ఋషి గా మారవలసిన అవసరం గురించి, ప్రపంచానికి విషాహారం కాకుండా స్వచ్ఛమైన ఆహారాన్ని పెట్టే రాజుగా మారవలసిన సందర్భాన్ని సవివరంగా వివరించారు. ఈ పద్ధతులను పాటిస్తూనే, యోగ, ధ్యానం ఆచరించడం ద్వారా కూడా మనం మన భూమిని, పంటను సంస్కరించే విధానాలను తెలియజేసినారు.


# ఐకెపిలలో కానరాని కొనుగోళ్లు



## మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

**కోదాడ,ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** ఆరు గాలం కష్టపడి పంట పండించిన రైతు తన పండిన పంటను అమ్ముకోవడానికి కంటతడి పెడుతున్నాడని అఖిలపక్ష నాయకులు రైతు సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా ఏర్పాటు చేయడం లేదని ఆరోపిస్తూ మంగళవారం కోదాడ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం సంబంధిత అధికారులు మొక్కుబడిగా టెంటు వేసి రిబ్బన్ కట్ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వెళ్ళినారు తప్ప ఇంతవరకు కాంటాలు ఏర్పాటు చేయడంలో, రైతులకు బస్తాలు ఇవ్వడంలో మొండి వైఖరి వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పార్టీ అధికారంలోకి రాకముందు రైతే రాజు,రైతు లేనిదే రాజ్యం లేదు,రైతే దేవుడు,రైతే వెన్నెముకని ప్రగల్భాలు పలికి, ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినాక రైతు పండించిన పంటను కొనడంలో మాత్రం సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు నారుమడి వేసిన నాటినుండి పొలం కోతకు వచ్చేవరకు ఎంత పెట్టుబడి అయిన వెనకాడకుండా నవ్వుతూ పెట్టుబడి పెట్టి పంటను పండిస్తాడు, చివరికి పండిన పంటను అమ్ముకునే సమయంలో రైతుకు కన్నీరే మిగులుతున్నది తప్ప రైతుల కళ్ళల్లో ఆనందం కనిపించట్లేదు అని వాపోయారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు బస్తాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. అనంతరం అనంతగిరి ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాననీ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాదు,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ,మల్లెబోయిన వెంకటేష్ బాబు,సామినేని సుబ్బారావు,సామినేని నాగేశ్వరరావు, కనగాల కోటి,అలవాల గురవయ్య,కనకాల శేషగిరి,వంగూరి ఏసుపాదం,బొమ్మకంటి లక్ష్మీ మ్మ నర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలియం ఉత్పత్తుల ధరలను వెంటనే తగ్గించాలి



**గరిడేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అకస్మాత్తుగా పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ డిమాండ్ చేశారు. గరిడేపల్లిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల పై భారం మోపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశం వెలిగిపోతుంది, పేదరికం లేని దేశంగా మారుతుందని మోదీ విదేశీ పర్యటనలో మాట్లాడిన మాటలు నీటి బుడగలు అయ్యాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచి పేదవారి నడ్డి విరిచిందన్నారు. దీంతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు సతమతమవుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితులలో వంటగ్యాసు, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలను మరింత అణిచివేతకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడులకు, కార్పొరేట్ శక్తులకు, బూర్జువా, భూస్వామ్య వ్యవస్థకు తలవంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కార్మిక వర్గం ఎదుర్కొంటు న్నటువంటి సమస్యలను పట్టించుకో కుండా విదేశీ శక్తులకు, విదేశీ పెట్టుబడులకు తలవంచి నిత్యవసర వస్తువుల ధరలు పెంచి కార్మిక వర్గంపై మరింత బ.ా ం ా ని ౖ వె ా వ ు తు ు న్నా ర ని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పనులు లేక పొట్ట చేత పట్టుకొని పట్టణాలలకు పరుగులు తీస్తున్నారనీ ఇటువంటి పరిస్థితులలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి కార్మిక వర్గాన్ని మరింత పేదరికం లోకి నెట్టివేయబడుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే వంటగ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, నేను పక్షంలో ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# మాభూమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**'నేరేడుచర్ల ఏప్రిల్ 8 ప్రభాత వార్త** తెలంగాణలో బీసీ ఎస్స్. సి ,ఎస్. టిల రాజ్య స్థాపన కు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు. డా విశారధన్ మహారాజ్ 1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర పోస్టర్ ను నేరేడుచర్లలో మంగళవారం బీసీ, ఎస్స్ సి, ఎస్.టి హక్కులు,రాజ్యాధికార జేఏసీ ఆధ్వర్యంలోకరపత్రంఆవిష్కరించారు ఈ సందర్భంగాధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అవిరెండ్ల నాగేంద్రబాబు మాట్లాడుతూ ఏప్రిల్ 14 వ తేదీ అంబేద్కర్ జయంతి రోజున ఆదిలాబాద్ నుండి డా విశారాధన్ మహారాజ్ 1 లక్ష కిలోమీటర్ల రథయాత్ర ప్రారంభించి తెలంగాణ వ్యాప్తంగా 3 సంవత్సరాల 3 నెలలు తిరిగి హైదరాబాద్ లో పూర్తి చేస్తారని తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీల సామాజిక రాజకీయ జీవితంలో పెను మార్పులు తీసుకురావడానికి ఈ రథయాత్రలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు,మన తెలంగాణ సమాజాన్ని మనమే బాగు చేసుకుందాం అని అన్నారుఈ కార్యక్రమంలో ధనుంజయ నాయుడు, ఇంజమూరి మల్లయ్య, రాపోలు నవీన్, చిలక రాజు నాగరాజు , లావుడ్యా శ్రీను నాయక్, అమరారపు భరత్, ఇంజమూరి రాజేష్,తక్కెళ్ళ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు స్వీయ రక్షణ అవసరం



**అనంతగిరి ఏప్రిల్ 08 ప్రభాత వార్త:** బాలికలకు కరాటే,మార్షల్ ఆర్ట్స్,శారీరక దృఢత్వంతో పాటు స్వీయా రక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని అనంతగిరి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం షేక్ సలీమా అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలిక స్వీయ రక్షణలో భాగంగా రాణీ లక్ష్మీ మ్మబాయి రక్షణ పరిరక్షణ సెల్ఫ్ డిఫెన్స్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మూడు నెలలపాటు శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు శిక్షణ పొందిన విద్యార్థినిలు పెంకులు పగలగొట్టి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎస్.కె సలీమా మాట్లాడుతూ శారీరక దృఢత్వం ఆత్మవిశ్వాసంతో పాటు ఆకతాయిల నుండి బాలికలకు భద్రత ధైర్యవంతులుగా తయారు చేయడానికి స్వీయ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ కరాటే,సెల్ఫ్ డిఫెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలు బయట కరాటే నేర్చుకోవాలంటే కరాటే ఫీజులు కట్టలేని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందిని,దీనిని విద్యార్థులు ఉపయోగించుకోవాలి అన్నారు. మూడు నెలలు బాలికలలుగా శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ సుల్తానీ వెంకటేశ్వర్లును హెచ్ఎం గారు అభినందించారు. ఈ కరాటే డెమోలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**నేరేడుచర్లఏప్రిల్ 8 ప్రభాతవార్త** దిర్శించర్ల గ్రామంలో పలువురి లబ్ధిదారులకు మంజూరైన 3.08.500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లకొండ విజయలక్ష్మి మ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డిలు మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు, దిర్శించర్ల కు చెందిన నన్నే బ్రపగు సైదులు సరోజినమ్మ, సారెడ్డి క్రాంతి రెడ్డి, తక్కల రాకేష్, కందుకూరి సరోజన, కళ్యాణి,కుర్రి వనజాత, పెద్దపంగా సైదమ్మ లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం మేరకు చెక్కులుపంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లా సురేష్ండ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్దిర్శించర్ల కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మోదాల వెంకట సైదులు, మార్కెట్ డైరెక్టర్ పగిడపాటి సైదరెడ్డి, కుర్రి శీను, నన్నపంగా శీను, మొదల శ్రీనివాస్, జొన్నలగడ్డ గాంధీ పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**గరిడేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కొనుగోలు కేంద్రాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బండ కవిత అన్నారు. గరిడేపల్లి సబ్ మార్కెట్ యార్డులో సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె పి ఐ సి చైర్మన్ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి ఏ గ్రేడ్ ధాన్యానికి 23 20 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు ధరను ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలను సహకార సంఘం పరిధిలో ఉన్న రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్ ఏఈఓ త్రివేణి, సర్వారం సహకార సంఘం కార్యదర్శి తవిడ బోయిన గోపయ్య, సంగం సిబ్బంది ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఉల్లెందుల సతీష్, సందీప్, రైతు అప్పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పల్లెల్లో పెరుగుతున్న భక్తి భావం...
# ఏళ్ళ తరబడి కొనసాగుతున్న నగర సంకీర్త



రాజాపేట, ఏప్రిల్ 8 ప్రభాతవా ర్త

పల్లెల్లో భక్తి భావం రోజురోజుకు పెరుగుతున్నది. ఏకాదశి నగర సంకీర్తన రెండేళ్ల క్రితం ప్రారంభమై గ్రామీణ అన్ని గ్రామాలకు విస్తరించినది. సిద్దిపేట జిల్లా మర్కుక్ భవనందా ఆశ్రమం ఆధ్వర్యంలో శతకోటి రామనామ జప యజ్ఞం లక్ష ్యం మించి ఉత్సాహంగా క్రమం తప్పకుండా ప్రతి ఏకాదశి రోజున మండల కేంద్రంతో పాటు చల్లూరు, రఘునాథపురం, బేగంపేట, రేణిగుంట, కాల్వ పల్లి గ్రామాలలో ఉదయం 6 గంటలకు నగర సంకీర్తన కొనసాగుతున్నది. భక్తితో మానసిక ప్రశాంతత ఉల్లాస వాతావరణం దొరుకుతుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరాలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం లను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామార్చనలు నిర్వహించారు. భావానందాష్టకాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బల్ల దామోదర్, పెద్ది సంతోష్ కుమార్, బిర్రు శ్రీనివాస్, నాళ్ల శేఖర్, ఉప్పల రమేష్, కూనూరు బిక్షపతి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



మోటకొండూర్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మ్తండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన ఎర్ర చిన్న రాములు అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన పార్థివ దేహానికి ఆలేరు సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మోటకొండూరు మండల సెక్రటరీ జనరల్ ఎర్ర మల్లేష్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు రేగొండ రాంబాబు, పోలేపల్లి స్వామి క్యాసగల్ల ఆంజనేయులు, బబ్బురి రమేష్, బబ్బురి సత్యనారాయణ, కొల కృష్ణ, కొరుటూరిఆంజనేయులు, గొర్ల రాజు, శిగ సాయి, మల్లం కృష్ణ, ఎండ్రి భాను, రంగు మహేష్, పోలేపల్లి మేశ్రీ స్వామి, శ్రీకాంత్, సంగు నర్సి రెడ్డి, ఏనుగుల లక్షి ్మనారాయణ, క్యాసగల్ల మల్లయ్య, కరుణాకర్, సందీప్, గంగరపు ఆంజనేయులు, బాణపురం ఉప్పలయ్య, రేగొండ బాబు, జిట్టానర్సింలు కొలిపాక లక్ష ్మయ్య, లక్ష ్మణ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి..
## .ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ ఏప్రిల్ 8 , ప్రభాతవార్త :

ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ తో కలిసి ప్రభుత్వ వైద్యశాలలో వివిధ వార్డు లు పరిశీలించారు. రోగులతో ముచ్చటించి వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. వైద్యశాలలో ఉన్న వసతులపై, డాక్టర్ల కొరతపై హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ ను అడిగి తెలుసుకున్నారు. ఐదుగురు వైద్యుల అవసరం ఉందని డయాలసిస్ సెంటర్ కు తగిన వనరులను పెంచాలని కోరారు. ఈ సమీక్షలో డి.సి. హెచ్ వెంకటేశ్వర్లు టి ఎస్ ఎం ఐ డి సి డైరెక్టర్ జైపాల్ రెడ్డి , వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ దశరథ, రమణారెడ్డి ఆర్డీవో సూర్యనారాయణ ఎమ్మార్వో వాజిద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు
## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన కాగిత రామచంద్రపురంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇండ్లు రాలేదని ఎవరు ఆధైర్య పడోద్దని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి, కేఆర్సి పురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, మాజీ జెడ్పిటిసి బాణాల కవితా నాగరాజ్, మాజీ వైస్ యంపిపి బడేటి వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ పుట్టా రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్, దున్నా శ్రీనివాస్, నాగిరెడ్డి లింగారెడ్డి, అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం నీలిమాగాంధీ, తుమ్మేటి అంతిరెడ్డి, బంధారపు మల్లికార్జున్, మంచి కంటి వెంకటరెడ్డి, కాసాని శివ లింగం, పాతకోట్ల నాగేశ్వరరావు, నలమాద వీరబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీలో సొమ్ము
## కేంద్రానిది...సోకు రాష్ట్రానిది..



చండూరు రూరల్,8ఏప్రిల్,ప్రభాతవార్త:

సన్నబియ్యం విషయంలో కిలోకు రూ.40 ఇస్తున్న కేంద్రప్రభుత్వం ,రాష్ట్ర ప్రభుత్వం కలిపింది రూ.10మాత్రమేనని సన్నభియ్యం ఖర్చు భరించేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వమేనని బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి పిన్నింటతి నరేందర్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నకిరేకంటి లింగస్వామిగౌడ్ అన్నారు. మోదీ ప్రభుత్వం కరోనా సమయంనుంచి ఉచితంగా 5కిలోలు అదనంగా,1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానిదని ఏడాదికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నది మోదీ ప్రభుత్వమన్నారు. మంగళవారం ప్రభుత్వ పథకాల అర్హులైనవారినుండి ధరఖాస్తులను తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ పథకాన్ని రేషన్‌షాపుల వద్ద కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులతో ప్రారంభించడం సిగ్గు చేటన్నారు. నాణ్యతలోపించిన దొడ్డు బియ్యాన్ని గ్రేడింగ్ చేసి కల్తీ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నా రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు చర్యలు తీసుకోకుండా కమీషన్లకోసం కుమ్మక్కై దోచుకుంటున్నారన్నారు. రేషన్ షాపులవద్ద నరేంద్రమోడీ ఫ్లెక్సీలు పెట్టకుండా, కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల ఫోటోలు పెట్టడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గిరి శివకుమార్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, గ్రామ బిజెపి నాయకులు శిలువేరు వెంకన్న, ఉప్పునూతలచంద్రయ్య, గడ్డం సందీప్, అంజయ్య, ఉప్పునూతల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టపై బాంబులు అమర్చాం

భద్రాచలం, ప్రభాతవార్త :

వేట పేరుతో కర్రెగుట్టపైకి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వెంకటాపురం -వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత మంగళవారం పత్రికలకు విడుదల లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తూనే ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని మాట్లాడారని, ప్రజా పాలన అని చెప్పి ప్రజలు సమస్యలపై అనేక దరఖాస్తులు తీసుకుని అవి ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదని, ప్రత్యేక తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడి ప్రాణత్యాగం చేసి సాధించుకున్నారని, సామ్రాజ్య వాదుల దళారి నిరంకుశ పెట్టుబడిదారుల భూస్వాముల ప్రయోజనాలను నెరవేర్చడానికి రైతుల భూములను, ప్రజల భూములను, ఫారెస్ట్ భూములను ఆక్రమించి అప్పజెప్పుతున్నారని ఆరోపించారు. ఆ భూముల కోసం ప్రజలు, ప్రజా సంఘాలు పోరాడుతుంటే వారిపై పోలీసులు లాఠీ చార్జీలు చేసి, అరెస్టులు చేస్తు జైల్లో వేస్తున్నారని, ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించ లేదని ఒక సంవత్సరం లోపలనే తేలిపోయిందని, బహుళజాతి కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయడానికి బ్రాహ్మణీయ హిందూ పాసిస్టు బిజెపి కగార్ పేరుతో ప్రజలపై, ప్రజా సంఘాలపై, మావోయిస్టు పార్టీపై దాడులు కొనసాగుతున్నాయన్నారు.

## పల్లె దవఖాన సందర్శించిన తహసిల్దార్



రాజాపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

రాజపేట మండలంలోని పారుపల్లి దవఖానాను తాసిల్దార్ ఇంద్రకర్ అనిత మంగళవారం సందర్శించారు. గ్రామంలో కమిటీ హాల్ కోసం 10 లక్షలు మంజూరు కాగా స్థలం కోసం గ్రామస్తులు దరఖాస్తు చేసుకుంటే సర్వేయర్ తో సర్వే చేయించి , ఆర్ ఐ తో విచారణ చేసి కలెక్టర్ కి నివేదిక పంపుతామని అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణం చేసుకోవచ్చని తాసిల్దార్ తెలిపారు. వాటర్ ట్యాంక్, పైప్ లైన్, ఇతర పనులను పరిశీలించారు. ఆమె వెంట ఆర్ ఐ నరసింహులు, మాజీ సర్పంచ్ గౌర బక్కులు, ఏఎన్ ఎం, ఆశ కార్యకర్త పాల్గొన్నారు..



## దళారులను నమ్మిమోసపోవద్దు

హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్08,ప్రభాతవార్త:

దళారుల మాటలు నమ్మి ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోవద్దని బూరుగడ్డ పిఏసిఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పాతశివాలయం సమీపంలో బూరుగడ్డ పిఏసిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఏసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐఎన్‌టియుసి రాష్ట్రకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మాయమాటలు నమ్మి దళారుల కు ధాన్యాన్ని విక్రయించొద్దన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం లో విక్రయించి గిట్టుబాటు ధరతో పాటు, బోనస్ పొంది ఆదికలాభాలు పొందాలని కోరారు. కార్యక్రమములో అరుణ్ కుమార్‌దేశముఖ్, యరగాని గురవయ్యాగౌడ్, గూడెపు శ్రీను, సొసైటీకార్యదర్శి కీర్తి వెంకటేశ్వర్లు, రైతులు, సిబ్బంది, తదితరులు